ప్రజాశక్తి
మంగళవారం 5 మార్చి 2024 8 పేజీలు

గుంటూరు పల్నాడు

ఊరిస్తున్న సర్వేలు

గురజాలకు యరపతినేని శ్రీనివాస్-గుంటూరుకు ఆలపాటి రాజేంద్రప్రసాద్ పేర్లు

ప్రజాశక్తి - గుంటూరు జిల్లాప్రతినిధి

వచ్చే ఎన్నికల్లో టిడిపి నుంచి పోటీ చేసే అభ్యర్థుల జాబితాల్లో చోటు దక్కని పలువురు నేతలపై ఆ పార్టీ అధినేత చంద్రబాబు నాయుడు ఫోన్ వాయిస్‌తో మరోసారి సర్వేలు జరుగుతున్నాయి. గుంటూరు పశ్చిమ నుంచి ఒకేరోజు ఇద్దరు పేర్లు తెరపైకి వచ్చాయి. టిడిపి నుంచి మాజీ మంత్రి ఆలపాటి రాజేంద్ర ప్రసాద్, జనసేన నుంచి బోనబోయిన శ్రీనివాస్ యాదవ్ పేర్లు పరిశీలిస్తున్నారు. ఈ మేరకు వీరి పేర్లను ఐవిఆర్ సర్వేలో ఉంచారు. బిజెపితో పొత్తుంటే గుంటూరు పశ్చిమ స్థానాన్ని ఆ పార్టీకి కేటాయిస్తారని ఇప్పటి వరకు ప్రచారమైనా పొత్తుపై స్పష్టత లేకపోవడంతో తిరిగి టిడిపి, జనసేన నాయకులల్లో ఆశలు చిగురించాయి. జనసేన రెండో విడత జాబితాపై ఇంకా నిర్ణయం తీసుకోలేదని పార్టీ రాజకీయ వ్యవహారాల కమిటీ చైర్మన్ నాదెండ్ల మనోహర్ తెలిపారు. ప్రస్తుతం జరుగుతున్న పరిణామాలన్నీ ఊహాగానాలే అని వ్యాఖ్యానించారు. బిజెపితో పొత్తు వ్యవహారంపై ఢిల్లీ వెళ్లి వచ్చిన

తరువాతే స్పష్టత రావచ్చునని తెలిపారు. టిడిపి నుంచి బిసి మహిళ పి.మాధవి పేరు కూడా సర్వేలో అడిగారు.

మరోవైపు పల్నాడు జిల్లాలో పెండింగ్‌లో ఉన్న గురజాల స్థానాన్ని మాజీ ఎమ్మెల్యే యరపతినేని శ్రీనివాస్‌కే ఇవ్వనున్నట్టు తెలిసింది. ఈ స్థానంలో వైసిపి ఎమ్మెల్సీ జంగా కృష్ణమూర్తి పేరు ఇప్పటి వరకు ప్రచారంలో ఉన్నా ఆయన ఇటీవల చంద్రబాబు నాయుడు దాచేపల్లికి వచ్చినప్పుడు ఎంపి లావు శ్రీకృష్ణదేవరాయులతో కలిసి టిడిపిలో చేరకపోవడంతో ఆయన పేరును ప్రస్తుతం పెండింగ్‌లో పెట్టినట్టు తెలిసింది. జంగాకు గురజాల కేటాయించి యరపతినేనికి నర్సరావుపేట ఇవ్వాలనే కృష్ణదేవరయాలు ప్రతిపాదనలపై టిడిపిలోని కొన్నితరగతుల ప్రజలు వ్యతిరేకించారు. నర్సరావుపేటలో బిసి నాయకులు చదలవాడ అరవిందబాబు ఐదేళ్లుగా పార్టీలో చురుగ్గా పనిచేస్తున్నా ఆయన్ను మార్చాలనే ప్రతిపాదన తెరపైకి తీసుకురావడాన్ని పలువురు తప్పుపడుతున్నారు. అవసరమైతే నర్సరావుపేటలోనే జంగాకు అవకాశం ఇచ్చి తనకు గురజాల కేటాయించాలని యరపతినేని శ్రీనివాసరావు పట్టుపడుతున్నారు.

దాచేపల్లిలో ఇటీవల జరిగిన రా కదలిరా సభ విజయవంతం కావడంతో చంద్రబాబునాయుడు యరపతినేని వైపు మొగ్గు చూపుతున్నట్టు తెలిసింది. దీంతో తిరిగి యరపతినేని శ్రీనివాసరావుపేరును ఐవిఆర్ సర్వేలో పెట్టారు. గుంటూరు తూర్పు నుంచి అభ్యర్థులు ఎవ్వరన్నదీ ఇంకా స్పష్టత రాలేదు. శాసనమండలి మాజీ చైర్మన్ ఎం.ఎ.షరీఫ్ పేరు తెరపైకి వచ్చింది. ఆయన పేరు కూడా ఇటీవల ఐవిఆర్ సర్వేలో వచ్చింది. పెదకూరపాడులో రియల్టర్ భాష్యం ప్రవీణ్, కొమ్మాలపాటి శ్రీధర్ మధ్య అంతర్గంగా పోటీ నెలకొంది. ఇరువురు తమకే అవకాశం దక్కుతుందని భావిస్తున్నారు.

పూర్తి వార్త మెయిన్‌లో

మంత్రి వద్దకు వెళ్లకుండా నాయకులను అడ్డుకుంటున్న పోలీసులు

సమస్యలు వినే తీరిక మంత్రికి లేదా?

కౌలుదార్ల సమస్యలను విన్నవించేందుకు వెళ్లిన నాయకులు - అడ్డగించిన పోలీసులు

ప్రజాశక్తి - సత్తెనపల్లి : భూ యజమాని సంతకంతో సంబంధం లేకుండా కౌలురైతులకు గుర్తింపు కార్డులు ఇచ్చేలా చట్టాన్ని సవరించాలని, కౌలు రైతులకు ప్రత్యేక మంత్రిత్వ శాఖను ఏర్పాటు చేయాలని వినతిపత్రం ఇచ్చేందుకు రాష్ట్ర నీటి పారుదల శాఖ మంత్రి అంబటి రాంబాబు వద్దకు వెళ్తున్న కౌలురైతు, ఇతర సంఘాల నాయకులను పోలీసులు అడ్డుకున్నారు. నాయకులను పోలీసులు లాక్కెళ్లి జీపుల్లో ఎక్కించారు. పట్టణ పోలీస్‌స్టేషన్‌కు తరలించి గంటకుపైగా ఉంచి సొంత పూచికత్తుపై విడుదల చేశారు. అరెస్టయిన వారిలో రాధాకృష్ణ, హరిబాబుతోపాటు రైతు సంఘం పల్నాడు జిల్లా అధ్యక్షులు జి.బాలకృష్ణ, కౌలురైతు సంఘం మండల కార్యదర్శి పి.మహేష్, నాయకులు సిహెచ్.లక్ష్మీనారాయణ, బి.వెంకటేశ్వర్లు, టి.అమరలింగేశ్వరరావు, టి.హనుమంతరావు ఉన్నారు. వీరిని రైతు సంఘం రాష్ట్ర నాయకులు గద్దె చలమయ్య, సిపిఎం పట్టణ కార్యదర్శి డి.విమల, నాయకులు కె.శివదుర్గారావు, ఎ.వెంకటనారాయణ, జె.రాజకుమార్, కె.నాగేశ్వరరావు పరామర్శించారు. మంత్రి, పోలీసుల తీరును ఖండించారు.

ఐక్యతా అభివాదం చేస్తున్న వివిధ పార్టీలు, సంఘాల నాయకులు

7న గుంటూరులో ఇండియా ఫోరం సభ

హాజరు కానున్న డికె శివకుమార్, కె.రామకృష్ణ, వి.శ్రీనివాసరావు

ప్రజాశక్తి - గుంటూరు జిల్లాప్రతినిధి

ఇండియా ఫోరం ఆధ్వర్యంలో న్యాయ సాధన సభ మార్చి 7న గుంటూరు పెదకాకాని రోడ్డులోని సులేమాన్ ఖాన్ కంపెనీ మైదానంలో జరుగుతుందని కాంగ్రెస్, వామపక్షాల నాయకులు తెలిపారు. ఈ మేరకు స్థానిక సిపిఐ జిల్లా కార్యాలయంలో మంగళవారం విలేకర్లకు వివరాలు వెల్లడించారు. కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ షేక్ మస్తాన్ వలి, జిల్లా అధ్యక్షులు లింగంశెట్టి ఈశ్వరరావు, సిపిఐ జిల్లా కార్యదర్శి జంగాల అజయ్ కుమార్, సిపిఎం నగర కార్యదర్శి కె.నళినీకాంత్, విసికె పార్టీ రాష్ట్ర అధ్యక్షులు విద్యాసాగర్, ఆమ్ ఆద్మీ పార్టీ నాయకులు డాక్టర్ సేవా కుమార్, తెలుగు సేన పార్టీ జాతీయ అధ్యక్షులు సత్యారెడ్డి, సిపిఐ (ఎంఎల్) లిబరేషన్ జిల్లా నాయకులు లోకం భాస్కర్‌రావు, భారత్ బచావో నాయకులు కోల నవజ్యోతి మాట్లాడారు. కేంద్రంలో మతోన్మాద నరేంద్ర మోడీ, బిజెపి, ఆర్‌ఎస్‌ఎస్ నరహంతక ప్రభుత్వాన్ని 2024 ఎన్నికల్లో ఇంటికి సాగనంపాలన్నారు. రాష్ట్రంలోని వైసిపి, టిడిపి, జనసేన అధినేతలు నిత్యం నరేంద్ర మోడీకి జపం చేస్తూ రాష్టానికి తీరని అన్యాయం చేస్తున్నారని, ఈ మూడు పార్టీలను వచ్చే ఎన్నికల్లో ఓడించాలని పిలుపునిచ్చారు. సభకు కర్ణాటక రాష్ట్ర డిప్యూటీ సీఎం డి.కె. శివకుమార్, కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర అధ్యక్షులు షర్మిల, సిపిఐ రాష్ట్ర కార్యదర్శి కె.రామకృష్ణ, సిపిఎం రాష్ట్ర కార్యదర్శి వి.శ్రీనివాస్‌రావు, పలు రాజకీయ పార్టీల, ప్రజాసంఘల రాష్ట్ర నాయకులు హజరవుతారని చెప్పారు. మేధావులు, కార్మికులు, రైతులు, అన్ని రంగాల ప్రజలు పాల్గొనాలని కోరారు. సమావేశంలో సిపిఐ నగర కార్యదర్శి కోట మాల్యాద్రి, కాంగ్రెస్ పార్టీ నగర అధ్యక్షులు ఉస్మాన్, వివిధ సంఘాల నాయకులు అరుణ్ కుమార్, హనుమంతరావు, చైతన్య, బి.వెంకటేశ్వర్‌రెడ్డి, మోహన్‌రెడ్డి, కరీం పాల్గొన్నారు.

పంట దగ్ధమై 46 రోజులైనా స్పందించరేం

- కోల్డ్ స్టోరేజి అగ్నిప్రమాదంపై ప్రభుత్వం నిర్లిప్తత బాధాకరం
- బాధిత రైతులకు మార్కెట్ ధర ప్రకారం పరిహారం చెల్లించాలి
- పూర్తిస్థాయిలో బీమా చెల్లించని యాజమాన్యంపై చర్యలు తీసుకోవాలి - సబ్ కలెక్టర్‌కు రైతుసంఘం, పసుపు రైతుల సంఘం వినతి

సబ్‌కలెక్టర్‌కు వినతిపత్రం అందిస్తున్న రైతుసంఘం, పసుపురైతుల సంఘం నాయకులు

ప్రజాశక్తి-తెనాలి

కోల్డ్ స్టోరేజ్ అగ్నిప్రమాదం సంభవించి 46 రోజులు దాటినా బాధిత రైతులకు ప్రభుత్వం నుంచి ఊరట లభించకపోవటం బాధాకరమని ఏపి రైతు సంఘం రాష్ట్ర అధ్యక్షులు వి.కృష్ణయ్య అన్నారు. దుగ్గిరాల శుభం మహేశ్వరి కోల్ట్ సోరేజీలో జనవరి 19న అగ్నిప్రమాదం జరిగిన సంగతి తెలసిందే. పసుపు రైతులు పెద్ద ఎత్తున నష్టపోయిన నేపథ్యంలో వారికి న్యాయం చేయాలని ఏపీ రైతు సంఘం, రాష్ట్ర పసుపు రైతుల సంఘం ఆందోళనలో భాగంగా సోమవారం సబ్ కలెక్టర్ ప్రఖర్ జైన్‌ను నాయకులు కలిశారు. వినతిపత్రం ఇచ్చి సుదీర్ఘంగా ఆయనతో చర్చించారు. అనంతరం కృష్ణయ్య మాట్లాడుతూ కోల్డ్ స్టోరేజ్ యాజమాన్యం సరకుకు తగిన రీతిలో బీమా చెల్లించకపోవటంతోనే రైతుల భవితవ్యం ప్రశ్నార్థకంగా మారిందన్నారు. బీమా సక్రమంగా చెల్లిస్తే దాదాపు రూ.150 కోట్ల పరిహారం దక్కేదన్నారు. మరోపక్క రైతుల ఇచ్చిన జాబితా ప్రకారం చూస్తే కోల్డ్ స్టోరేజ్ యాజమాన్యం లెక్కలు దాదాపు 30 వేల బస్తాలు అదనంగా

2లో

నారాకోడూరులో గంటలపాటు నిలిచిన ట్రాఫిక్

ప్రజాశక్తి - చేబ్రోలు

పోలీసులు, ప్రభ నిర్వాహకుల సమన్వయ లోపంతో నారాకోడూరులో సోమవారం గంటల పాటు ట్రాఫిక్ స్తంభించింది. సాయంత్రం నాలుగు గంటల నుండి రాత్రి ఏడు గంటల వరకూ వాహనలు ఎక్కడిక్కడే నిలిచాయి. శివరాత్రి నేపథ్యంలో క్వారీ తిరునాళ్ల సందర్భంగా ఏర్పాటు చేసిన ప్రభ నిలబెట్టేందుకు పొక్లెయినర్లను తేవడంతో వాటిని ఈ సమస్య తలెత్తింది. గుంటూరు, పొన్నూరు, తెనాలి రహదార్ల కిలోమీటర్ల పాటు వాహనాలు భారీగా నిలిచాయి. వాహనం అంగుళం కదలాలన్నా నానా అవస్థలు పడాల్సి వచ్చింది. ఉద్యోగాలు, రోజువారి పనులు చేసుకుని ఇళ్లకు తిరిగి వేళ్లే సమయంలో ఈ సమస్య తలెత్తతడంతో ప్రయాణికులు తీవ్ర అసహనానికి గురయ్యారు. మరికొందరు డొంక రోడ్లు, అడ్డదార్లు చూసుకుని ఇళ్లకు చేరారు.

నేడు జయహో బిసి రాష్ట్ర సదస్సు

బిసి డిక్లరేషన్ విడుదల చేయనున్న చంద్రబాబు, పవన్‌కల్యాణ్ 2 లో

సాంబశివరావు కుటుంబాన్ని పరామర్శిస్తున్న విక్టర్ ప్రసాద్

దళితులపై దాడులను సహించం

మృతుని కుటుంబానికి విక్టర్ ప్రసాద్ పరామర్శ

ప్రజాశక్తి-కొల్లిపర

దళితులపై దాడులు హత్యలు జరిగితే సహించేది లేదని ఆంధ్రప్రదేశ్ ఎస్సీ కార్పొరేషన్ చైర్మన్ విక్టర్ ప్రసాద్ అన్నారు. గత నెల 26వ తారీఖున హత్య గురైన దళిత యువకుడు నాలాది సాంబశివరావు కుటుంబాన్ని ఆయన సోమవారం పరామర్శించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎస్సీ జాతి ప్రజలకు అన్యాయం జరిగితే ఐకమత్యంగా పోరాడాలని, అన్యాయం జరిగిన వెంటనే ప్రశ్నించాలని అన్నారు. అధికారులు వెంటనే స్పందించకుంటే చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. ఎస్సీ, ఎస్టీ, 302 కేసులో ఎఫ్ఐఆర్ నమోదైన 24 గంటల్లో రూ.4.10 లక్షల పరిహారం ఇవ్వాల్సి ఉండగా హత్య జరిగి వారం రోజులైనా ఇంతవరకు ఇవ్వలేదన్నారు. అధికారులు వెంటనే స్పందించి పరిహారాన్ని బాధిత కుటుంబానికి ఇవ్వాలని కోరారు. నాలాది సాంబశివరావు కుటుంబానికి 5 ఎకరాల పొలం ప్రభుత్వ ఉద్యోగము 8 లక్షల రూపాయలు నష్టపరిహారాన్ని అందజేయాలని ప్రభుత్వాన్ని కోరారు. కార్యక్రమంలో బుద్ధిష్ట్ సొసైటీ ఆఫ్ ఇండియా కార్యదర్శి ఎంద్రపాటి అశోక్, తెనాలి ఒకటో డివిజన్ కార్పొరేటర్ సురేంద్ర, సిహెచ్.కిరణ్, రాజేశ్వరరావు, ఎస్.కిరణ్ తెనాలి డీఎస్పీ రమేష్, సిఐ వెంకటేశ్వర్లు తహశీల్దార్ శ్రీనివాసులు, ఎస్ఐ ఆర్.రవీంద్రారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

పంట దగ్ధమై 46 రోజులైనా స్పందించరేం

(మొదటి పేజీ తరువాయి)

ఉందన్నారు. ప్రభుత్వం చొరవచూపి ఈ లెక్కలను త్వరితగతిని తేల్చాలని, ప్రస్తుత మార్కెట్ రేటు కంటే బీమా కంపెనీ చెల్లించే సొమ్ము తక్కువగా ఉంటే ఆ మొత్తం వ్యత్యాసాన్ని ప్రభుత్వమే చెల్లించాలని కోరారు. ఎన్నికల వచ్చేలోగానే రైతులకు న్యాయం చేయాలని డిమాండ్ చేశారు. రైతుసంఘం రాష్ట్ర కార్యదర్శి ప్రభాకరరెడ్డి మాట్లాడుతూ కోల్డ్ స్టోరేజిలో జరిగిన అగ్నిప్రమాదంతో రైతులు దిక్కుతోచని స్థితిలో ఉన్నారని, ఘటనకు బాధ్యులైన యాజమాన్యంపై కేసు నమోదు చేయాలని అన్నారు. ఈ ఘటనపై ప్రభుత్వం ఎందుకు నిర్లిప్తంగా వ్యవహరిస్తోందో అర్థం కావటంలేదన్నారు. ఏపీ పసుపు రైతుల సంఘం రాష్ట్ర కన్వీనర్ జొన్నా శివశంకరరావు మాట్లాడుతూ కోల్డ్ స్టోరేజి అగ్ని ప్రమాదంపై సబ్ కమిటీ నివేదికను బయటపెట్టలేదన్నారు. ప్రస్తుతం పసుపు క్వింటాళ్ ధర రూ.13 వేల వరకూ ఉందని, ఆ ధర ప్రకారం కోల్డ్ స్టోరేజి యాజమాన్యం చెల్లింస్తుందో, బీమా కంపెనీ చెల్లిస్తుందో, ప్రభుత్వం చెల్లిస్తుందోకాని మొత్తం మీద రైతులకు న్యాయం జరిగేంతవరకూ దుగ్గిరాలలో నిరాహారదీక్ష కొనసాగుతుందని స్పష్టంచేశారు. కార్యక్రమంలో పసుపు రైతుల సంఘం రాష్ట్ర కమిటీ సభ్యులు ములకా శివసాంబిరెడ్డి, బాధిత రైతుల కమిటీ కన్వీనర్ వి.వెంకట్రామయ్య పాల్గొన్నారు.

కర్పూరి ఠాగూర్ విగ్రహాలు పెట్టండి

ప్రజాశక్తి-గుంటూరు జిల్లా ప్రతినిధి

బీహార్ మాజీ ముఖ్యమంత్రి, భారతరత్న కర్పూరి ఠాగూర్ విగ్రహాలను రాష్ట్రంలోని అన్ని జిల్లా కేంద్రాల్లో ఏర్పాటు చేయాలని నాయీబ్రాహ్మణ జెఎసి రాష్ట్ర అధ్యక్షులు తాటికొండ నరసింహారావు సోమవారం జిల్లా కలెక్టర్ వారిని నాయీబ్రాహ్మణ జేఏసీ ప్రతినిధి వర్గం స్వయంగా కలిసి వినతి పత్రం అందజేశారు. జననాయక్ కర్పూరి ఠాగూర్ సామాజిక న్యాయం కోసం నిస్వార్థంగా బీద వర్గాలకు సైతం సమన్యాయాన్ని పాటించి ప్రజల మన్నలను పొందారని గుర్తు చేశారు. బిసిలకు 27 శాతం రిజర్వేషన్లు అమలు చేసిన ఏకైక ముఖ్యమంత్రి ఠాగూర్ అని కొనియాడారు. కలెక్టర్ వేణుగోపాలరెడ్డిని కలిసిన టి.శ్రీను, లక్ష్మీనారాయణ ఉన్నారు.

నేడు జయహో బిసి రాష్ట్ర సదస్సు

బిసి డిక్లరేషన్ విడుదల చేయనున్న చంద్రబాబు, పవన్ కల్యాణ్

ప్రజాశక్తి - గుంటూరు జిల్లాప్రతినిధి

జయహో బిసి రాష్ట్ర సదస్సు, టిడిపి, జనసేన పార్టీల బిసి డిక్లరేషన్ సభ నాగార్జున విశ్వవిద్యాలయం ఎదుట బైబిల్ మిషన్ మహా సభల ప్రాంగణంలో మంగళవారం జరగనుంది. టిడిపి అధినేత నారా చంద్రబాబు నాయుడు, జనసేన అధినేత పవన్ కళ్యాణ్, జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్, టిడిపి రాష్ట్ర అధ్యక్షులు అచ్చెన్నాయుడు సీనియర్ నేత, మాజీ మంత్రి యనమల రామకృష్ణుడు, టిడిపి బిసి సాధికార కమిటి చైర్మన్ కొల్లు రవీంద్రతో పాటు రెండు పార్టీలకు చెందిన అగ్ర నాయకులు, కార్యకర్తలు సదస్సులో పాల్గొననున్నారు. టిడిపి, జనసేన అధికారంలోకి వస్తే బిసిల అభ్యున్నతికి అమలు చేయనున్న పథకాలపై ఈ సభలో డిక్లరేషన్ ఇవ్వనున్నారు. సభకు కనీసం

సభా వేదిక వద్ద ఏర్పాట్లను పరిశీలిస్తున్న నాయకులు

లక్షన్నర మందిని సమీకరించాలని జిల్లా నాయకులకు పార్టీ అగ్రనేతలు లక్ష్యాన్ని నిర్ణయించారు. బీసీల అభ్యున్నతికి నిర్దిష్ట విధానాలు, చర్యలతో ఒక సమగ్ర బీసీ డిక్లరేషన్‌ను చంద్రబాబు, పవన్ కల్యాణ్ విడుదల చేస్తారని అచ్చెన్నాయుడు తెలిపారు. విస్తృత చర్చల ఆధారంగా ఈ డిక్లరేషన్‌ను రూపొందిస్తామన్నారు. గత ఐదేళ్లలో బిసిలకు జరిగిన అన్యాయంపై సభలో నాయకులు వివరించనున్నారు. సదస్సు ప్రాంగణాన్ని అచ్చెన్నాయుడు, కొల్లురవీంద్ర, ఎమ్మెల్యే అనగాని సత్యప్రసాద్, ఎమ్మెల్సీ దువ్వారపు రామారావు, మాజీ ఎమ్మెల్సీ బీద రవిచంద్ర సోమవారం సాయంత్రం పరిశీలించారు. ఇదిలా ఉండగా బహిరంగ సభను జయప్రదం చేయాలని టిడిపి నాయకులు కోరారు. ఈ మేరకు పోస్టర్‌ను టిడిపి గుంటూరు తూర్పు నియోజకవర్గం కార్యాలయంలో సోమవారం ఆవిష్కరించారు. కార్యక్రమంలో టిడిపి జిల్లా అధ్యక్షులు తెనాలి శ్రావణ్ కుమార్, గుంటూరు తూర్పు ఇన్‌ఛార్జి మొహమ్మద్ నసీర్, యర్రగొండపాలెం అభ్యర్థి యరిక్సన్ బాబు, దాసరి రాజా మాస్టర్, పోతినేని శ్రీనివాస్‌రావు, జాగర్లముడి శ్రీనివాస్‌రావు, నగర అధ్యక్షులు డేగల ప్రభాకర్, జిల్లా బీసీ సెల్ అధ్యక్షులు వి.శ్రీను, నియోజకవర్గం అధ్యక్షులు ఎం.మురళి పాల్గొన్నారు.

మల్లేశ్వరస్వామి ఆలయంలో బ్రహ్మోత్సవాలకు ఏర్పాట్లు పూర్తి

ప్రజాశక్తి-పెదకాకాని రూరల్

మహాశివరాత్రి సందర్భంగా పెదకాకాని మల్లేశ్వర స్వామి ఆలయంలో నిర్వహించే బ్రహ్మోత్సవాలకు ఏర్పాట్లు పూర్తయ్యాయి. ఈనెల 6 నుంచి 12 వరకూ నిర్వహించే బ్రహ్మోత్సవాల ఏర్పాట్లపై ఆలయ ఉప కమిషనర్ దాసర శ్రీరామవరప్రసాద్, ఆలయ ధర్మకర్తల మండలి చైర్మన్ అమ్మిశెట్టి శివశంకరరావు వివరాలను సోమవారం వెల్లడించారు. మహాశివరాత్రి బ్రహ్మోత్సవాలకు రాష్ట్ర నలూమూలల నుంచి సందర్శకులు తరలి వస్తారు. అందుకు తగిన రీతిలో పూర్తిస్థాయిలో సౌకర్యాలు కల్పించారు. దర్శనం కోసం ప్రత్యేక కూలైన్లను ఏర్పాటు చేశారు. వేసవి తాపాన్ని తట్టుకునేందుకు వీలుగా చలువ పందిళ్లు ఏర్పాటు చేశారు. ప్రత్యేకంగా విద్యుద్దీపాలంకరణ చేశారు. 30 అడుగుల కటౌట్లను ఆలయ ప్రాంగణంలో, పెదకాకాని కూడలిలో ఏర్పాటు చేశారు. శివరాత్రి రోజు స్వామివారి కళ్యాణం నిర్వహణకు ఆలయం వెలుపల ప్రత్యేకంగా స్టేజిని ఏర్పాటు చేశారు. సందర్శకులకు ఉచిత అన్నప్రసాద వితరణకు దాతల సహకారంతో ఏర్పాట్లు చేశారు. తాగునీరు, పారిశుధ్యం వంటి మౌలిక సదుపాయాలు కల్పించారు. 8న రాత్రి శివకళ్యాణం, 10న సాయంత్రం ఐదు గంటలకు రథోత్సవం, 11న చెరువులో తెప్పోత్సవం నిర్వహించనున్నామని, తొలిరోజైన బుధవారం శ్రీభ్రమరాంబ సమేత శ్రీ మల్లేశ్వర స్వామివార్లను పెండ్లి కుమార్తె, పెండ్లి కుమారుడిగా భక్తులు దర్శించుకుంటారని ఉప కమిషనర్ చెప్పారు.

అభివద్ధి కోసం మమ్మల్ని ఆశీర్వదించండి

ప్రజాశక్తి - చేబ్రోలు

మండల కేంద్రమైన చేబ్రోలులో వైసిపి శ్రేణులతో సోమవారం సమావేశం నిర్వహించారు. ఆ పార్టీ గుంటూరు ఎంపీ అభ్యర్థి కిలారు వెంకటరోశయ్య, పొన్నూరు ఎమ్మెల్యే అభ్యర్థి అంబటి మురళికృష్ణ మాట్లాడారు. అందరి సహకారం 2024లో మరోసారి వైసిపి ప్రభుత్వాన్ని గెలిపిద్దామని అన్నారు. పొన్నూరు నియోజకవర్గాన్ని అభివృద్ధి పథంలో నడిపించామని, గుంటూరు పార్లమెంట్ నియోజకవర్గాన్నీ అభివృద్ధి చేసేందుకు అవకాశం ఇవ్వాలని రోశయ్య కోరారు. అంబటి మురళికృష్ణను ఎమ్మెల్యేగా ఆశీర్వదిస్తే పొన్నూరును మరింత అభివృద్ధి చేస్తారన్నారు.

టిడిపి వచ్చినా వాలంటీరు వ్యవస్థ ఉంటుంది : పుల్లారావు

ప్రజాశక్తి-చిలకలూరిపేట : వాలంటీర్లు వైసిపి కోసం పనిచేయవద్దని మాజీ మంత్రి ప్రత్తిపాటి పుల్లారావు అన్నారు. స్థానిక పండరీపురంలో తన నివాసంలో సోమవారం విలేకర్లతో మాట్లాడారు. వాలంటీర్లు ఏ ఒక్క పార్టీ కోసం పనిచేయ రాదన్నారు. పట్టణంలో ప్రస్తుతము పని చేస్తున్న 750 మంది వాలంటీర్లను టిడిపి అధికారంలోకి వచ్చినా తీసేయబోమని చెప్పారు. వాలంటీర్లకు మంచి భవిష్యత్ ఉంటుందన్నారు.

బొల్లా బ్రహ్మనాయుడు ఓటమి ఖాయం

జీవీ ఆంజనేయులు, మక్కెన మల్లికార్జునరావు విమర్శలు

ప్రజాశక్తి-వినుకొండ

ఆదర్శ సీఎంగా దేశంలోనే ఖ్యాతి గణించిన నారా చంద్రబాబు నాయుడును వీధి రౌడీలా మీసాలు మెరుదిప్పే పనికిమాలిన ఎమ్మెల్యే బొల్లా బ్రహ్మనాయుడు అధికార మదంతో చేసిన విమర్శలను టిడిపి ఖండిస్తోందని పల్నాడు జిల్లా టిడిపి అధ్యక్షులు మాజీ ఎమ్మెల్యే జిబి ఆంజనేయులు అన్నారు. తన నివాసంలో సోమవారం సాయంత్రం విలేకరుల సమావేశంలో ఆయన మాట్లా డుతూ దాచేపల్లిలో జరిగిన రా కదలిరా సభ విజయవంతం కావడంతో బొల్లాకు మతి భ్రమించి మాట్లాడుతున్నారని అన్నారు. 1999 నుండి 2004 వరకు ఎమ్మెల్యే టికెట్ కోసం చంద్రబాబు చుట్టూ తిరిగి బాబు కాళ్లు పట్టుకున్న వ్యక్తి బ్రహ్మనాయుడు అని, టిడిపిలో సీటు ఇవ్వక పోవడంతో పార్టీలు మారారని, అటువంటి వ్యక్తి వెన్నుపోట్ల గురించి మాట్లాడటం విడ్డూరంగా ఉందన్నారు. ఐదేళ్ల పాలనలో ఎన్నో అవినీతి అక్రమాలు చేశారని ఆరోపించారు. వరికెపూడిసెల ప్రాజెక్టు నిర్మిస్తానని లేదంటే ప్రజలకు మొహం చూపనని ఎన్నికల ముందు వాగ్దానం చేసి పల్నాడు ప్రజలని మోసం చేసింది మీరు కాదా అని ప్రశ్నించారు. వరికెపూడిసెల

మాట్లాడుతున్న జీవీ ఆంజనేయులు

ప్రాజెక్టుకు అటవీ అను మతులు, టైగర్ ఫారెస్ట్ అనుమతులు తీసుకువచ్చింది ఎంపీ లావు శ్రీకృష్ణదేవరాయలు అని, ప్రాజెక్టు నిర్మాణంలో చిత్తశుద్ధిలేని వైసిపి ప్రభుత్వం ఒక్క రూపాయి నిధులు కూడా కేటాయించకుండా పర్యావరణ అనుమతి ఇవ్వకుండా మోసం చేసిందన్నారు.పల్నాడు ప్రాంతంలో మెడికల్ కాలేజీ తీసుకొచ్చేందుకు, హైవే రోడ్డు నిర్మాణానికి 3000 కోట్లు కేంద్రం నుంచి నిధులు తీసుకువచ్చేందకు కృషి చేసిన శ్రీకృష్ణదేవరాయలును అవమానకరంగా మాట్లాడటం దుర్మార్గమన్నారు. సమావేశంలో మాజీ ఎమ్మెల్యే పక్కన మల్లికార్జునరావు,టిడిపి నాయకులు కోటయ్య, ఆచారి, గోవిందరాజులు, కౌన్సిలర్ నన్నేసా పాల్గొన్నారు.

టిడిపి, జనసేన కార్యకర్తల భేటీ

ప్రజాశక్తి-తాడేపల్లి : టిడిపి తాడేపల్లి పట్టణ నాయకులతో జనసేన నాయకులు సోమవారం సమావేశమయ్యారు. మంగళగిరిలో ఉమ్మడి అభ్యర్థిగా పోటీ చేస్తున్న నారా లోకేష్‌ను గెలిపించుకుంటామని ప్రకటించారు. సమావేశంలో టిడిపి పట్టణ కార్యదర్శి వల్లభనేని వెంకట్రావు, జనసేన పార్టీ నాయకులు శింగంశెట్టి వెంకట్, తదితరులు పాల్గొన్నారు.

చర్మకారులకు రుణాలివ్వాలని వినతి

ప్రజాశక్తి - మంగళగిరి : వెలగపూడి రాష్ట్ర సచివాలయంలో ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర సాంఘిక సంక్షేమ శాఖ చీఫ్ సెక్రటరీ కె.హర్షవర్ధన్‌ను ఆంధ్రప్రదేశ్ చర్మకార సేవా సంఘం రాష్ట్ర అధ్యక్షులు బి.రాజారావు సోమవారం కలిశారు. చర్మకారులు, డప్పు కళాకారులకు రుణాలు మంజూరు చేయించాలని వినతిపత్రం ఇచ్చారు. మంగళగిరి నియోజకవర్గంలోని 250 మంది చర్మకారులు, డప్పు కళాకారులకు రుణాలు మంజూరు చేయించాలని కోరారు.

రోడ్డు ప్రమాదంలో ఇద్దరు రైతులు మృతి

ప్రజాశక్తి- మాచర్ల

వెల్దుర్తి మండలంలోని మండాది సమీపంలో ఆదివారం రాత్రి జరిగిన రహ దారి ప్రమాదంలో ఇద్దరు రైతులు మృతి చెందారు. ఇంటి దగ్గర నుండి ద్విచ క్రవాహనంపై మిరపకాయల కల్లాలకి వెళ్లే క్రమంలో రోడ్డు దాటుతుండగా వీరి వాహనాన్ని టాటా మాక్స్ వాహనం ఢీ కొట్టింది. ఈ ప్రమాదంలో శీలం కోటిరెడ్డి(40) సంఘటన స్థలంలోనే మృతి చెం దారు. శీలం శివారెడ్డి (60)ని మాచర్ల ప్రభుత్వ వైద్యశాలకు తరలించి చికిత్స అందిస్తుం డగా మృతి చెందారు.

కోటిరెడ్డికి ఇద్దరు కుమా ర్తెలు, ఒక కుమారుడు. వాళ్లిద్దరూ పన్నెండేళ్లలోపు వారు. శివా రెడ్డికి ఒక కుమారుడు, ఒక కుమార్తె. వీరికి వివాహం అయింది. సోమవారం మాచర్ల ప్రభుత్వ వైద్య శాల మృతుల బంధువుల రోదనలతో నిండి పోయింది. పోస్టు మార్టమ్ అనంతరం మృతదేహాలను కుటుంబ సభ్యు లకు అప్పగించారు. వెల్దుర్తి పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

మృతులు శీలం కోటిరెడ్డి, శీలం శివారెడ్డి

నాగార్జునసాగర్ నుండి ఎర్రగొండపాలెం వరకు ఉన్న రహదారిని ఇటీవల జాతీయ రహదారిగా విస్తరించిన తరువాత గడిచిన 6 నెలల సమయంలోనే పలు ప్రమాదాలు చోటుచేసుకుని ప్రాణాలు పోవడం జరిగింది. మద్యం సేవించి వాహనాలు నడపటం, పరిమితికి మించి వేగంగా వాహనాలను నడపటం ప్రమాదాలకు కారణంగా తెలుస్తుంది. జాతీయ రహదారిపై అధికారులు స్పెషల్ డ్రైవ్‌లను ఏర్పాటు చేసి వాహనదారులకు ప్రమాదాలు జరగకుండా జాగ్రత్తలు తీసుకోవాలని ప్రజలు కోరుతున్నారు.

నేడు బాలల హక్కుల పరిరక్షణ కమిషన్ పర్యటన

ప్రజాశక్తి-పల్నాడు జిల్లా : ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర బాలల హక్కుల పరిరక్షణ కమిషన్ మంగళవారం పల్నాడు జిల్లాలో పర్యటించనుంది. కమిషన్ చైర్ పర్సన్ కేసలి అప్పారావు, సభ్యులు బి.పద్మావతి,గొండు సీతారాం, జె.రాజేంద్రప్రసాద్ మంగళవారం పర్యటించనున్నారు. ఇందుకు సం బంధించిన వివరాలను కమిషన్ కార్యదర్శి సోమవారం ఒక ప్రకటనలో తెలిపారు. మంగళ వారం 12 గంటలకు మంగళగిరిలో బయలుదేరి మధ్యా హ్నం ఒంటి గంటకు నరసరావుపేట చేరుకుంటారు.

KANAKADURGA FINANCE LIMITED
(RBI ద్వారా గుర్తింపు పొందినది)
బ్రాంచిఆఫీస్ : 6-9-18/ఎ, 1వ అంతస్తు, 9/1 అరండల్‌పేట, లిబాస్ బిల్డింగ్, ఇండస్‌ఇండ్ బ్యాంక్ ప్రక్కన, గుంటూరు.
-1st ఫ్లోర్, మహావీర్‌కాలేజ్ ఎదురు, మెయిన్‌రోడ్, గుంటూరు- నల్లచెరువు. - బ్రాంచ్ ఆఫీస్ : రేపల్లె.
-బ్లాక్ నెం.21, #21-241,1st ఫ్లోర్, రూరల్ పోలీస్‌స్టేషన్‌రోడ్, వినాయకుడి గుడి దగ్గర, చిలకలూరిపేట-522616. ఫోన్ :9100202258

బంగారు వేలం ప్రకటన

ఈ ప్రకటన ద్వారా ప్రజలకు తెలియజేయునది ఏమనగా ది. 25-03-2024 ఉ॥ 10-00 గం॥లకు మా బ్రాంచి ఆఫీసు నందు 684.0 గ్రాముల వస్తువులు కుదవపెట్టిన పాత బంగారం నగలు హెడ్డాఫీసు : డోర్ నెం.54-9-23, 100 అడుగుల రోడ్డు, ఆటోనగర్, విజయవాడ-7 నందు వేలం వేయబడుతున్నాయి. వేలం వేయబడుతున్న నగలు వినియోగదారులు సమయం దాటిపోయిన విడిపించు కోకుండా వదిలిపెట్టిన నగలు అప్పులు తీసుకున్న వారందరికీ మా వేలం నోటీసులు రిజిష్టర్ పోస్టుద్వారా పంపించడం జరిగింది. వేలంలో పాల్గొనదలచిన వారు తమ అడ్రస్ ప్రూఫ్ మరియు ఐడి ప్రూఫ్ వెంటే తీసుకొని రావాలి. సెక్యూరిటీ డిపాజిట్ మరియు టోకెన్ ఇవ్వడం అనేది కంపెనీ నిర్ణయంపై ఆధారపడి ఉంటుంది. మరిన్ని వివరాలు మరియు నియమ నిబంధనల కొరకు దయచేసి విజయవాడలో మా హెడ్డాఫీసులో సంప్రదించండి.

ఆథరైజ్డ్ ఆఫీసర్
కనకదుర్గా ఫైనాన్స్ లిమిటెడ్
H.O. : 100 అ॥ రోడ్డు, ఆటోనగర్, విజయవాడ-7.
Cell : 80088 12798

NOTICE
IN THE COURT OF THE HON'BLE SENIOR CIVIL JUDGE:: SATTENAPALLI
I.A.No.860/2023 in O.S.No: 444 / 2016

Between:
Ella Kartheak Ravi Simha ... Petitioner /Plaintiff
AND
Bellamkonda Saraswathi ...Respondent/Defendant

To,
Bellamkonda Saraswathi,W/o.Koti Nagaiah,R/o.Door No:2-11A,2-1 to 2-154, Panchayat Office Road,Satram Road,Balemarru Village,Krosuru Mandal, Palnadu Dist.

పై నెంబరు దావాలోని ఐ.ఎ. నెం:860/2023 రో రెస్పాండెంట్/ ప్రతివాది అయిన మీకు శ్రీ కోర్టు వారి ద్వారా నోటీసులు/సమన్లు పంపించినను మీకు ముట్టనందున శ్రీ కోర్టు వారు మీకు Substitute Service ద్వారా పేపరులో ప్రకటన ద్వారా నోటీసులు తెలియపరచమని ఆర్డరు వేయగా,సదరు ఆర్డరు ప్రకారము మీరు ది:12-04-2024న ఉ. గం.10-30 ని.లకు పై తెలిపిన కోర్టునకు మీరు స్వయంగా కాని, మీ అడ్వకేటు ద్వారా గాని హాజరు అయి మీ ఆక్షేపణలు తెలియపరచుకొనవలయును. లేనియెడల మీ పరోక్షమందు విచారించి తీర్మానించబడునని తెలియపర్చడమైనది.

(శ్రీ కోర్టు వారి అనుమతితో)
వాయిదా తేది:12-04-2024
నోట్ : పబ్లికేషన్ దాఖలు నిమిత్తము ది:05-03-2024కి వాయిదా అయి ఉన్నది.

చావా నాగేశ్వర రావు,
వాది తరపు అడ్వకేట్,గుంటూరు.

NOTICE
BEFORE THE HON'BLE DISTRICT CONSUMER DISPUTES REDRESSAL COMMISSION AT GUNTUR
E.A.No.98/2023 in C.C No.57 /2023

Between
Vangala Anasuya Bala Tejaswini ...Petitioner/Complainant
And
Rainbow Constructions, Guntur,Rep.by it's Prop.Vallapuri Vara Prasad & Another ....Respondents/Opposite Parties

To,
R-1: Rainbow Constructions, Guntur, Rep.by it's Prop.Vallapuri Vara Prasad, S/o.Seshagiri Rao,
R-2: Vallapuri Vara Prasad, S/o Seshagiri Rao, Both are R/o.Flat No.102, Sai Gopala Krishna Towers,6/2 line SVN Colony, Guntur City.

పై నెంబరు C.C లోని ఇ.ఎ.లో 1 &2 రెస్పాండెంట్స్/ఆఫోజిట్ పార్టీలు అయిన మీకు గౌరవ కమీషన్ వారి ద్వారా నోటీసులు పంపించినను మీకు ముట్టనందున గౌరవ కమీషన్ వారు మీకు నోటీసును Subsituted Service ద్వారా పేపరులో ప్రకటన ద్వారా తెలియపరచమని ఆర్డరు వేయగా, సదరు ఆర్డరు ప్రకారము మీరు ది:20-03-2024న ఉ. గం. 10-30 ని.లకు పై తెలిపిన శ్రీయుత కమీషన్ వారి యెదుట మీరు స్వయంగా కానీ, మీ అడ్వకేటు ద్వారా గానీ హాజరు అయి మీ ఆక్షేపణలు తెలియపరచుకొన వలయును. లేనియెడల మీ పరోక్షమందు విచారించి తీర్మానించబడునని తెలియపర్చడమైనది.

(శ్రీయుత కమీషన్ వారి అనుమతితో)
వాయిదా తేది:20-03-2024

తీగల దుర్గా ప్రసాద్,
కంప్లైనెంట్ తరపు అడ్వకేట్,
అరండల్ పేట 8వలైను, గుంటూరు.

మహారాజశ్రీ గుంటూరు ప్రిన్సిపల్ సీనియర్ సివిల్ జడ్జి గారి కోర్టులో
SOP No. 8/2024

Between :
1. షేక్ జాకీరున్నిసా
2. షేక్ ఖాదర్‌బీ
3. షేక్ షబాన .... పిటీషనర్లు

ఎదిరి

షేక్ మహమ్మద్ ఖాసిం ... రెస్పాండెంట్

పై నంబరు SOP లోని పిటీషనర్లు, లేటు షేక్ కరీముల్లా గారికి భార్య మరియు పిల్లలు అయి ఉన్నారు. సదరు షేక్ కరిముల్లా గారు O.S. No. 690/2012లో ప్రిన్సిపల్ సీనియర్ జడ్జి కోర్టు, గుంటూరు వారి ద్వారా ప్రతివాదిపై డిక్రీ పొంది యున్నారు. తదుపరి సదరు షేక్ కరిముల్లా గారు 22-1-2015 న సదరు డిక్రీ బాకీ వసూలు కాకుండానే మరణించియున్నారు. సదరు డిక్రీ బాకీ వసూలు నిమిత్తం పై నంబరు SOP లోని పిటీషనర్లు సక్సేషన్ సర్టిఫికెట్ పొందు నిమిత్తం ఈ నంబరు SOP ని దాఖలు చేసియున్నారు. సదరు పిటీషన్పై ఎవరికైన ఏ విధమై అభ్యంతరం ఉన్న యెడల ది.25-03-2024న ఉదయం 10:30 గం॥లకు పై తెలిపిన కోర్టు వారి ఎదుట హాజరయి తెలుపుకొన వలసినదిగా యావన్మంది కి తెలియజేయటమైనది.

::కోర్టు వారి ఉత్తర్వుల ప్రకారం ::
వాయిదా : ది. 25-03-2024

చెరుకూరి సత్యనారాయణ
పిటీషనరు తరపు న్యాయవాది
2/1, అరండల్ పేట, గుంటూరు.
మొబైల్ నెం. : 9848664587

IN THE COURT OF SENIOR CIVIL JUDGE, SATTENAPALLI
O.S. NO. 267/2013

Between :
Cherukuri Durga Bhavani & Others ... Plaintiff
And
Vuyyuru Sambaiah & Others ... Defendants

To,
D7 - Pamulapati Venkateswara Rao, S/o Sambasiva Rao, R/o 3-64, 1-1 to 4-125/4, OC Area, Perecherla (V), Medikonduru Mandal, Guntur.
D11 - Chukka Joseph Tambi @ David Raju, S/o Late Ratna Babu, R/o D.No. 2-100, Near Church, Sirangipalem Village, Phirangipuram Mandal, Guntur District.

పై నెంబరు దావాను Cancellation of Sale Deeds and conformation of Possession నిమిత్తం దాఖలు చేయగా, సదరు దావాలో 7వ ప్రతివాదికి మరియు 11వ ప్రతివాదికి నోటీసు నిమిత్తం వాయిదా ది.8-4-2024వ తేదీకి వాయిదా వేసియున్నారు. సదరు వాయిదా రోజు ఉదయం 10-30 గం.లకు పై కోర్టు ఎదుట మీరు హాజరయి లేక మీ న్యాయవాది మీకు గల ఆక్షేపణలను తెలియపరచు కొనవలెను. లేనియెడల మీ పరోక్షమున కేసు తీర్మానించబడునని ఇందుమూలంగా తెలియజేయటమైనది.

For appearance of D7 & D11 on
Date : 8-4-2024

G.Seetarami Reddy,
Advocate for Plaintiff.

ఒరిజినల్ పాస్‌పోర్టులు పోయినవి

పల్నాడు జిల్లా సత్తెనపల్లి మండలం దీపాల దిన్నెపాలెం కు చెందిన వాసిరెడ్డి శ్రీనివాస్ తండ్రి వాసిరెడ్డి సాయిబాబు కుటుంబానికి చెందిన ఒరిజినల్ పాస్ పోర్టు లు పోయినవి. 28-02-2024వ తేదీన సత్తెనపల్లి మండలం దీపాల దిన్నెపాలెం నుండి ద్విచక్ర వాహనంపై సత్తెనపల్లి వస్తుండగా పాస్ పోర్ట్ లు ఉన్న కవరు మార్గమధ్యలో పోయినది. వాసిరెడ్డి శ్రీనివాస్ V0507472, మొవ్వా భావన U6283954, వాసిరెడ్డి జష్మిత V0507030, వాసిరెడ్డి ధన్విత్ A22594814 నెంబరు గల ఒరిజినల్ పాస్ పోర్టు లు పోయినవి. దొరికిన వారు ఈ క్రింది చిరునామాకు తెలియపరచ గలరు. స్వయంగా తెచ్చి ఇచ్చిన వారికి తగిన పారితోషికం ఇవ్వబడును.

ఇట్లు
వాసిరెడ్డి శ్రీనివాస్,
తండ్రి సాయిబాబు,
దీపాలదిన్నెపాలెం,
సత్తెనపల్లి మండలం, పల్నాడు జిల్లా
సెల్ నెం 9581475767.

పురపాలక సంఘ కార్యాలయము, సత్తెనపల్లి

ఆర్.ఓ.సి.నెం.113/2021/ఎ1 — **తేది : 02-03-2024**

షాపు రూముల బహిరంగ వేలము ప్రకటన

సత్తెనపల్లి పురపాలక సంఘ పరిధిలో గల మునిసిపల్ షాపింగ్ కాంప్లెక్స్ నందలి ఈ దిగువ తెలిపిన షాపు రూములు నిర్ణయించిన నెలసరి అద్దెపై బహిరంగ వేలమును తేది : 12-03-2024న మంగళవారం ఉదయం 11-00 గం.లకు మునిసిపల్ కార్యాలయము నందు మునిసిపల్ కమీషనరు గారిచే గాని లేదా వారి అనుమతి పొందిన అధికారి వారిచేగానీ బహిరంగ వేలము నిర్వహించబడును. **1) ఎన్‌టిఆర్ షాపింగ్ కాంప్లెక్స్ నందలి** షాపు నెంబర్లు 6,7,9,23,24,26,30,32 మరియు 35లు (6వ నెం. వికలాంగులు (PHC)లకు కేటాయింపు చేయబడినవి. **2) యర్రం వెంకటేశ్వరరెడ్డి మున్సిపల్ షాపింగ్ కాంప్లెక్స్ :** షాపు నెంబర్లు 14,15,17 మరియు 18 (14వ నెం. బి.సి. (సొసైటీ) వారికి కేటాయింపు చేయబడినవి) **3. వావిలాల గోపాలకృష్ణయ్య మునిసిపల్ షాపింగ్ కాంప్లెక్స్ :** షాపు నెంబర్లు 1,2,3,4 మరియు 5 (4వ నెం. బి.సి.(సొసైటీ) మరియు 2వ నెం. ఎస్.సి.లకు కేటాయింపు చేయబడినవి) **4) శ్రీమతి గంటా సరస్వతి మునిసిపల్ షాపింగ్ కాంప్లెక్స్ :** షాపు నెంబర్ 2, **5) రాజీవ్‌గాంధీ కూరగాయల మార్కెట్ నందలి షాపు నెంబర్లు** 3,5,14,15,17,18,19,20,27, 28,29,30,38,39,40,41,42,43, మరియు 44 (3,5,14,15,17,19,28,30,38,39,41,43,44 జనరల్ కేటగిరి, 18 మరియు 29 ఎస్.టి. కేటగిరి, 20,27, 40 ఎస్.సి. కేటగిరి, 42 వికలాంగులు (PHC)లకు సదరు బహిరంగ వేలమునకు సంబంధించిన పూర్తి వివరములు కార్యాలయము పనిచేయు వేళలలో రెవెన్యూ విభాగం నందు అడిగి తెలుసుకొన వచ్చును.

సం/- కొమిలి షమ్మి, కమీషనరు,
సత్తెనపల్లి పురపాలక సంఘం

నోటీసు
మహారాజ శ్రీ గుంటూరు ప్రిన్సిపల్ సీనియర్ సివిల్ జడ్జి వారి కోర్టులో
E.A.No.73/2021 in E.P.No.74/2021 in O.S No:116 / 2015

బిట్వీన్:
చింతల ధర్మతేజ ... పిటీషనర్
మరియు
బోమ్మనబోయిన నాగరాజు (డి.హెచ్.ఆర్.) వగైరా .... రెస్పాండెంట్స్

To,
ఆర్-2/ జె.డి.ఆర్-2: తోట చక్రపాణి S/o.సాంబశివ రావు, డోర్ నెం:4-6-179/3, శారద ఎన్ క్లేవ్, 3వ ఫ్లోర్, 3వ లైన్ విష్ణు నగర్, గుంటూరు.

పై నెంబరు ఇ.పి.లోని ఇ.ఎ. నెం:73/2021 క్లైమ్ పిటీషనులో R-2/ JDR No.2 అయిన మీకు పై కోర్టు వారి నుండి అనేక సార్లు సమన్లు పంపించినను మీకు ముట్టనందున మీ నోటీసు నిమిత్తం ఈ పేపరు ప్రకటన ద్వారా తెలియజేయమని ది:02-04-2024కి వాయిదా వేసినారు. కావున ఆ రోజున ఉ.గం.10-30 ని.లకు పై కోర్టు వారి ఎదుట స్వయంగా గాని, మీ ప్లీడరు గారి ద్వార గాని హాజరై మీకు గల ఆక్షేపణలు తెలుపుకొనగలరు. లేనిచో మీ పరోక్షమున విచారించి తీర్మానించబడును.

(శ్రీ కోర్టు వారి ఉత్తర్వుల ప్రకారం)
వాయిదా తేది: 02-04-2024

వి.వి.సుధాకర రావు,
పిటీషనర్ తరపు అడ్వకేట్,
8/1 అరండల్ పేట, గుంటూరు.
సెల్ 9866813675

COURT NOTICE
IN THE COURT OF THE III ADDL. JUNIOR CIVIL JUDGE:: GUNTUR
OS No:1743/2022

Between:
Kalyanam Sireesha Devi .... Plaintiff
And
Guntupalli Subba Rao .... Defendant

To.
Guntupalli Subba Rao,S/o.Uma Maheswara Rao,R/o.Door No.15-6-81, H.No:59-2-232, Reddla Bazar, Near Zenda chettu, Old Guntur, Guntur City & Dist.-522001

పై నెంబరు దావాలో ప్రతివాది అయిన మీకు పై కోర్టు నుండి వారి నుండి సమన్లు పంపించినను మీరు తీసుకొనక కాలయాపన చేయుచున్నందున మీకు సమన్లు ఈ పేపరు ప్రకటన ద్వారా తెలియజేయమని ది:26-03-2024 కి వాయిదా వేసినారు.కావున ఆ రోజున ఉ. గం.10-30 ని.లకు పై కోర్టు వారి ఎదుట మీరు స్వయంగా గానీ లేక మీ వకీలు గారి ద్వారా గానీ హాజరై మీకు గల ఆక్షేపణలను తెలుపుకోగలరు. లేనిచో శ్రీ కోర్టు వారిచే చట్ట ప్రకారం తీర్మానించబడును.

(శ్రీ కోర్టు వారి ఉత్తర్వుల ప్రకారం)
వాయిదా తేది:26-03-2024

కళ్యాణం కృష్ణమూర్తి,
వాది తరపు న్యాయవాది,
సీతారామ్ నగర్ 5వలైను,
గుంటూరు. సెల్:94402 60914

నోటీసు
మహారాజశ్రీ సత్తెనపల్లి సీనియర్ సివిల్‌జడ్జి వారి కోర్టులో
I.A. 919/2024 OS 152/2017 IA 920/2024

బిట్వీన్
చల్లా బిందుప్రియ ....వాది
వర్సెస్
1. చల్లా వెంకట రామారావు
2. చల్లా @ కొఠారు వెంకాయమ్మ మానసిక వికలాంగురాలు rep by her mother కొఠారు నాగేంద్రం

టు
చల్లా @ కొఠారు వెంకాయమ్మ W/o late ఆదినారాయణ, మానసిక వికలాంగురాలు rep by her mother కొఠారు నాగేంద్రం W/o రత్తయ్య, 72 సం॥లు, పాకాలపాడు గ్రామం, సత్తెనపల్లి మండలం.

పై ఐ.ఎ.ల నందు మీకు అనేక పర్యాయములు పోస్ట్ ద్వారాను, కోర్టు ద్వారాను నోటీసు పంపియున్న సదరు నోటీసులు మీకు చేరనందున శ్రీ కోర్టువారు పేపరు పబ్లికేషన్ ద్వారా నోటీసు అందజేయమని ఆదేశాలు జారీ చేసియున్నారు. పై నెంబరు ఐ.ఎ.ల నందు మీరు నోటీసు అందజేయు నిమిత్తం ది. 6-3-2024నకు వాయిదా అయివున్నది. మీరు స్వయంగా గానీ, మీ వకీలు ద్వారా గానీ ది. 6-3-2024 పై కోర్టు హాజరు కాగలరు. లేనియెడల మీకు ప్రతికూలంగా ఆదేశాలు జారీ చేయబడును.

చిలుకా చంద్రశేఖర్,
న్యాయవాది.

గ్రామ పంచాయితీ కార్యాలయము, మందడం

టెండరు ప్రకటన

తేది: 04-03-2024

గుంటూరు జిల్లా తుళ్ళూరు మండలం, మందడం గ్రామ పంచాయితీకి 2024-25 సం.మునకు గాను ఈ దిగువ తెల్పిన షెడ్యూల్లో చూపిన సామానులు సరఫరా చేయుటకు / మనుషుల సర్వీసు కొరకు సీల్డు టెండర్లు గ్రామ పంచాయితీ కార్యాలయంలో కార్యదర్శి గారిచే లేదా వారి అనుమతి పొందిన వారిచే గాని ది. 11-03-2024వ తేదీ మధ్యాహ్నం గం. 3,00ల వరకు స్వీకరించబడి అదేరోజు మధ్యాహ్నం గం. 3.30 ని.లకు హాజరైన టెండరుదారుల సమక్షంలో తెరవబడును. టెండర్లు దాఖలు చేయువారు షెడ్యూల్లో తెలిపిన ధరావత్తు చెల్లించిన రశీదును జత పరచి టెండరు దాఖలు చేయవలెను. ధరావత్తు చెల్లించని టెండర్లు తిరస్కరించబడును. ఏ కారణము తెలుపకయే టెండర్లు వాయిదా వేయుటకు లేదా మార్పులు చేయుటకు కార్యదర్శిగారికి పూర్తి అధికారము కలదు. ఇతర వివరములకు కార్యాలయం పనివేళల యందు సంప్రదించవచ్చును.

షెడ్యూలు

వ. నెం.	వివరములు	టెండరు ధరావత్తు
01.	2024-25 సం॥నకు గ్రామ పంచాయితీకి అవసరమగు ప్రజారోగ్య సామానులు సరఫరా చేయుట	రూ.200-00
02.	2024-25 సం॥నకు గ్రామ పంచాయితీకి అవసరమగు పిడబ్ల్యుఎస్ సామానులు సరఫరా చేయుట	రూ.200-00
03.	2024-25 సం॥నకు గ్రామ పంచాయితీకి అవసరమగు ఎలక్ట్రికల్ సామానులు సరఫరా చేయుట	రూ.200-00
04.	2024-25 సం॥నకు గ్రామ పంచాయితీకి అవసరమగు స్టేషనరీ సామానులు సరఫరా చేయుట	రూ.100-00
05.	2024-25 సం॥నకు టెండరు పద్ధతిపై స్వీపర్ కం డ్రైన్ క్లీనర్ పోస్టులు 12 మనుషుల సర్వీసు కొరకు (1-4-2024 నుండి 31-3-2025)	రూ.50-00 (ఒక్కో పోస్టుకు)
06.	2024-25 సం॥నకు టెండరు పద్ధతిపై ఎలక్ట్రీషియన్ పోస్టు (1) మనిషి సర్వీసు కొరకు (1-4-2024 నుండి 31-3-2025)	రూ.50-00
05.	2024-25 సం॥నకు టెండరు పద్ధతిపై టర్న్‌కాక్ పోస్టు (1) మనిషి సర్వీసు కొరకు (1-4-2024 నుండి 31-3-2025)	రూ.50-00

(సం॥)షేక్ మహబూబ్ సుభాని
పంచాయితీ కార్యదర్శి,
గ్రామ పంచాయితీ, మందడం

నకిలీ పురుగు మందులతో నష్టపోయాం

కలెక్టర్ 'స్పందన'కు 108 ఫిర్యాదులు

ప్రజాశక్తి-పల్నాడు జిల్లా

జగనన్నకు చెబుదాం లో వచ్చిన ఫిర్యాదులకు మొదటి ప్రాధాన్యత ఇచ్చి త్వరితగతిన పరిష్కారం మార్గం చూపాలని జగనన్నకు చెబుదాం కార్యక్రమం పట్ల ప్రజల్లో విశ్వాసం పెంపొందించాలని జిల్లా కలెక్టర్ శివ శంకర్ అధికారులను ఆదేశించారు. జిల్లా కలెక్టరేట్ లో డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ స్పందన సమావేశ మందిరంలో సోమవారం జరిగిన 'జగనన్నకు చెబుదాం' స్పందన ఫిర్యాదులను కలెక్టర్ ఎల్.శివ శంకర్ , జిల్లా జాయింట్ కలెక్టర్ ఎ.శ్యామ్ ప్రసాద్, ట్రైనీ కలెక్టర్ కల్పశ్రీ, జిల్లా రెవిన్యూ అధ్యికారి కె.వినాయకం స్వీకరించారు. అర్జీదారులు తమ సమస్యలను పరిష్కరించాలని కోరుతూ 108 వినతులను సమర్పించారు.

పంట గిడసబారి నష్టపోయాం

నకిలీ బయోపురుగు మందులతో పంట గిడసబారి ఎదుగుదల లేక తీవ్రంగా నష్టపోయానని, 6.50 సెంట్లకు ముందస్తు కౌలు చెల్లించి సాగుచేపడితే ఒక ఎక రాలో వచ్చే దిగుబడి కూడా రాలేదని , రూ 15 లక్షల మేర నష్టపోయానని తనకు న్యాయం చేయాలని రొంపిచర్ల మండలం పరగటిచర్లకి చెందిన కౌలు రైతు మంద పాటి వెంకటేశ్వర్లు వేడుకున్నారు. కేర్ అగ్రిటెక్ కంపెనీ ప్రతినిధులను నిలదీస్తే నిర్లక్ష్యంగా సమాధానం చెబుతున్నారని, దీనిపై స్థానిక ప్రజాప్రతి నిధులను కలిసినా, పోలీస్‌స్టేషన్‌లో ఫిర్యాదు చేసినా ప్రయోజనం లేదని అన్నారు.

భార్యకు పెన్షన్ మంజూరు చేయండి.

గుండె సంబంధిత వ్యాధితో బాధపడుతున్న భార్యకు మందులకు వేలకు వేలు ఖర్చు అవుతున్నాయని, కుటుంబ పోషణ కూడా భారంగా ఉందని, తన భార్యకు పెన్షన్ మంజూరు చేసి ఆదుకోవాలని మాచవరం మండలం కొప్పునూరు పరిధిలోని హుస్నాబాద్ తండా కు చెందిన పింప్లి వెంకట్రావు నాయక్ విజ్ఞప్తి చేశారు. ఇప్పటి వరకు రూ 3 లక్షల మేర అప్పు చేశానని, తనకు ఇల్లు తప్ప మరే ఇతర ఆస్తులు లేవని, తమ పిల్లలు బతుకు దెరువు కోసం కూలీ పనులు చేసుకునేందుకు ఇతర ప్రాంతాలకు వలస వెళ్లారని చెప్పారు.

అటవీ సాగు భూమికి హక్కులు కల్పించండి

ముప్పై రెండేళ్ల క్రితం గ్రామ సమీపంలో ఉన్న 6 ఎకరాల అటవీ భూమిని బాగు చేసి సాగు చేసుకుంటూ కుటుం బాన్ని పోషించుకుంటున్నానని అటవీ హక్కుల చట్టం ప్రకారం తాము సాగు చేసుకుంటున్న భూమికి సాగు హక్కులు కల్పించి ఆదుకోవాలని మాచవరం మం డలం చెన్నయ్యపాలానికి చెందిన బోడా కోట్యానాయక్ వేడుకున్నారు.

అర్జీదారులతో మాట్లాడుతున్న కలెక్టర్ ఎల్. శివశంకర్

రెవిన్యూ అధికారుల అనినీతి

వినుకొండ మండలం బ్రాహ్మణపల్లి రెవిన్యూ గ్రామ పరిధిలో రెవెన్యూ అధికారులు అవినీతి పరాకాష్టకు చేరిందని ముడుపులు ఇస్తే ఒకరి భూములు మరొకరికి వెబ్ ల్యాండ్ నందు నమోదు చేయడం పరిపాటిగా మారిందని పిడిఎం రాష్ట్ర నాయకులు వై. వెంకటేశ్వరరావు అన్నారు. అధికారుల తీరుతో నష్టపోయిన బాధితులతో కలిసి సోమవారం స్థానిక కలెక్టరేట్ వద్ద నిరసన తెలిపి జగన్నకు చెబుదాం కార్యక్రమంలో కలెక్టర్ కు ఫిర్యాదు చేశారు. ఈ సందర్భంగా వైవి మాట్లాడుతూ రెవెన్యూ అధికారుల అండదండలతో ఆక్రమణదారులు మరింత రెచ్చిపోయి శ్మశానాలు, వాగులు ఆక్రమిస్తు న్నారని వీరికి మద్దతుగా సర్వేయర్ రవికుమార్, విఆర్వోలు నాగరాజు, బ్రహ్మారెడ్డిలు రెవెన్యూ రికార్డులు తారుమారు చేస్తున్నారని మండిపడ్డారు. అక్రమాలకు పాల్పడిన రెవెన్యూ అధికారులపై చర్యలు తీసుకొని తక్షణమే బాధితులకు న్యాయం చేయాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్ జిల్లా సీనియర్ నాయకులు రెడ్డిబోయిన ప్రసన్నకుమార్, ఏపీ గిరిజన సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు వి.కోటా నాయక్, జాల్లపాలెం మాజీ ఉప సర్పంచ్ సురభి వెంకటేశ్వర్లు, కె.ఎన్.పి.ఎస్ రాష్ట్ర కార్యదర్శి కె.కష్ణ, పిడిఎం జిల్లా కార్యదర్శి జి.రామకృష్ణ, నాయకులు నల్లపాటి రామారావు పాల్గొన్నారు.

ఉద్యోగ అవకాశాలు పొందిన విద్యార్థులతో కళాశాల అధ్యాపకులు

ఈశ్వర్ విద్యార్థులకు ఉద్యోగాలు

ప్రజాశక్తి - నరసరావుపేట : స్థానిక కేసానుపల్లిలో ఈశ్వర్ ఇంజనీరింగ్ కళాశాలలో కొడ్నెస్ట్ బెంగుళూరు కంపెనీ ఆధ్వర్యంలో క్యాంపస్ ఇంటర్వ్యూ నిర్వహించడం జరిగిందని కళాశాల ప్రిన్సిపాల్ డాక్ట్ జి.నాగ మల్లేశ్వరరావు తెలిపారు. ఈ ఇంటర్వ్యూ లో 110 మంది పాల్గొనగా 12 మందికి ఉద్యోగావకాశాలు లభించినట్లు తెలి పారు. ఒక్కొక్కరికి రూ. 2.10 లక్షలు వార్షిక ఆదాయంతో ఉద్యోగ అవకాశం పొందారని తెలిపారు. కళాశాల సెక్రటరీ అండ్ కరస్పాండెంట్ షేక్.ఖరీమ్ మొహిద్దీన్ మాట్లాడుతూ రానున్న రోజుల్లో కళాశాలలో ఇంకా ఎక్కువగా క్యాంపస్ ఇంట ర్వ్యూలు నిర్వహిస్తారని చెప్పారు. ఉద్యోగ అవకాశాలు పొం దిన విద్యార్థులను కళాశాల చైర్మన్ షేక్ మీరావాలి ప్రత్యేకంగా అభినందించారు. కార్య క్రమంలో ప్లేస్మెంట్ ఆఫీసర్ షేక్ ముజీర్ పాల్గొన్నారు.

మెడల్స్ సాదించిన పవర్ లిఫ్టర్లను అభినందిస్తున్న చిత్రం

సత్తా చాటిన పల్నాడు పవర్ లిఫ్టర్లు

ప్రజాశక్తి-సత్తెనపల్లి రూరల్

ఆచార్య నాగార్జున విశ్వవిద్యాలయం లో జరిగిన ఇంటర్ కళాశాల పవర్ లిఫ్టింగ్ టోర్నమెంట్ లో పల్నాడు జిల్లా పవర్ లిఫ్టర్లు సత్తా చాటారు. ఆదివారం జరిగిన టోర్నమెంట్ లో పురుషుల జట్టులో 66 కేజీల విభాగంలో అశోక్ కుమార్ బంగారు పతకం సొంతం చేసుకున్నాడు. 66కేజీల విభాగం లో టి.శివ రజత పతకం సాధించాడు. మహిళా జట్టు 47 కేజీల విభాగం లో ఎం.అనుషా , 76కేజీల విభాగం లో టి. జ్యోతి బంగారు పతకాలు సాధించారు. పల్నాడు జిల్లా జట్టు ఓవరాల్ టైటిల్స్ స్ట్రాంగ్ మెన్ ఎం అశోక్ కుమార్, స్ట్రాంగ్ ఉమెన్ టి.జ్యోతి గెలుచుకున్నారు. త్వరలో పంజాబ్ లో జరగ నున్న ఆల్ ఇండియా ఇంటర్ యూనివర్శిటీ టోర్నమెంట్ లో ఎం.అశోక్, ఎం.అనూష, టి.జ్యోతి లు ఎంపికైనట్లు పల్నాడు జిల్లా పవర్ లిఫ్టింగ్ అసోసియేషన్ కార్యదర్శి, కోచ్ పసుపులేటి సురేష్ సోమవారం తెలిపారు. మెడల్స్ సాదించిన క్రీడాకారులను పవర్ లిఫ్టింగ్ అసోసియేషన్ అధ్యక్షులు జిమ్ము రాజు, షేక్ వలి,ఎస్ మణిరత్నం అభినందించారు.

జాతీయ భద్రతా వారోత్సవాలు

ప్రజాశక్తి - రెంటచింతల

భద్రతే మన ఆస్తి అని పనిచేస్తునంతసేపు దానికి ప్రాధాన్యత ఇచ్చినప్పుడే కుటుంబాలు క్షేమంగా ఉంటాయని పరాశక్తి సిమెంట్ ఫ్యాక్టరీ వైస్ ప్రెసిడెంట్ ఎం ఎస్ ఎన్ రాజు అన్నారు. సోమవారం ఫ్యాక్టరీ ఆవరణలో 53 వ జాతీయ భద్రత వారోత్సవాలనుకు సంబంధించి ర్యాలీ నిర్వహించారు తొలుత భద్రత జెండా ఆవిష్కరణ, కార్మికుల చేత ప్రతిజ్ఞ చేయించారు. జనరల్ మేనేజర్ ఎ.రామకష్ణారెడ్డి, వెంకట్రావు, మల్లికార్జునరావు, వేణుగోపాల్ రెడ్డి పాల్గొన్నారు.

యూత్ మాక్ పార్లమెంట్

ప్రజాశక్తి - నరసరావుపేట

నరసరావుపేట స్థానిక తిరుమల ఇంజనీరింగ్ కళాశాలలో కేంద్ర యువజన వ్యవహారాలు, క్రీడా మంత్రిత్వ శాఖ, నెహ్రూ యువ కేంద్ర గుంటూరు, తిరుమల ఇంజనీరింగ్ కళాశాల సంయుక్త ఆధ్వర్యంలో జిల్లాస్థాయి యూత్ మాక్ పార్లమెంట్ కార్యక్రమం నిర్వహించారు.ఈ కార్యక్రమంలో భాగంగా న్యూ ఇండియా న్యూ ఇనిషియేట్స్, నారి శక్తి,గరీబ్ కళ్యాణ్, చిరుధాన్యాల ఉత్పత్తి, ఉపయోగాలు వంటి అంశాలపై చర్చించారు.నెహ్రూ యువ కేంద్ర యువ అధికారి కిరణ్మయి దేవిరెడ్డి అధ్యక్షత వహించిన ఈ కార్యక్రమాన్ని కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ వై. వి. నారాయణ ముందుగా స్వామి వివేకానంద చిత్రపటానికి పూలమాలవేసి ప్రారంభించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ నవభారత నిర్మాణానికి యువత సహకారం ఎంతో విలువైనదని యువత నాయకత్వ లక్షణాలు అలవర్చుకోవాలని చెప్పారు. కళాశాల సెక్రటరీ అండ్ కరస్పాండెంట్ రావెల. సత్యనారాయణ మాట్లాడారు. జిల్లా యూత్ మాక్ పార్లమెంట్లో పాల్గొన్న విద్యార్థులకు పార్టి సిపెంట్ సర్టిఫికెట్స్ అందజేశారు. కళాశాల టిపిఓ ఎం. సాంబ శివరావు, ఎన్ఎస్ఎస్ అధికారులు పాల్గొన్నారు.

ఆల్ ఇండియా అంతర్ విశ్వవిద్యాలయ పోటీలకు

ముప్పాళ్ళ ధనలక్ష్మి వ్యాయామ కళాశాల విద్యార్థులు

ప్రజాశక్తి-ఈపూరు

ఈ నెల 1,2 వ తేదీలలో ఆచార్య నాగార్జున విశ్వవిద్యాలయంలో జరిగిన అంతర్ కళాశాలల సాఫ్ట్ బాల్,శపక్ తక్రా పోటీలు, మహిళల,పురుషుల పవర్ లిఫ్టింగ్ పోటీలలో ముప్పాళ్ళ ధనలక్ష్మి వ్యాయామ కళాశాల విద్యార్థులు ప్రతిభ కనబరిచి ఆచార్య నాగార్జున విశ్వవిద్యాలయం జట్టులో స్థానం సాధించినట్లు ప్రిన్సిపాల్ డాక్టర్ చుండు వెంకటరావు సోమవారం తెలిపారు.

సాఫ్ట్ బాల్ పోటీలలో ఎస్ కె హయుమ్ ప్రథమ స్థానం, యామర్తి శ్రీనివాస్ ద్వితీయ స్థానం, శపక్ తక్ర పోటీలలో ఎం.వంశీ ప్రథమ స్థానం, మహిళల పవర్ లిఫ్టింగ్ పోటీలలో 47 కేజీల విభాగంలో ఎం.అనూష (గోల్డ్ మెడల్) ప్రథమ స్థానం సాధించారన్నారు.

ఎం. అనూష, ఎస్.కె హయుమ్,ఎం.వంశీ, వై.శ్రీనివాస్

పురుషుల పవర్ లిఫ్టింగ్ పోటీలలో 74 కేజీల విభాగంలో బాలసుబ్రమణ్యం (సిల్వర్ మెడల్) ద్వితీయ స్థానం, 66 కేజీల విభాగంలో జి శివాంజనేయులు (బ్రాంజి మెడల్) సాధించారన్నారు. ఎంపికైన విద్యార్థులను కరస్పాండెంట్ మేదరమెట్ల రామ శేషగిరిరావు, అధ్యాపకులు ఆర్ బలరాం నాయక్,అరవింద్,వంశీ చైతన్య, షేక్ బాజీ అభినందించారు.

చిరస్మరణీయుడు వెలగపూడి రామకృష్ణ

కెసిపి జనరల్ మేనేజర్ రమణారావు

ప్రజాశక్తి - మాచర్ల

స్వాతంత్రానంతర భారతావని అభివృద్ధికి అవసరమైన పరిశ్రమలను స్థాపించి భారతదేశ చరిత్రలో తనకంటూ ఒక స్థానాన్ని నిలుపుకున్న పారిశ్రామిక దిగ్గజం వెలగపూడి రామకృష్ణ అని జనరల్ మేనేజర్ కెవి రమణారావు అన్నారు. స్థానిక కెసిపి సిమెంట్ ఫ్యాక్టరీ ఆవరణలో వెలగపూడి రామకష్ణ 128వ జయంతోత్సవాలు సోమవారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా జరిగిన కార్యక్రమంలో రమణారావు మాట్లాడుతూ ముఖ్యంగా ఆంధ్రప్రదేశ్ మౌలిక అభివృద్ధిలో రామకృష్ణ పాత్ర కొనియాడ తగిందన్నారు. మాచర్ల పట్టణంలో నిర్మించిన కెసిపి సిమెంట్ ఫ్యాక్టరీ ఎంతోమందికి ఉపాధి కల్పించడమే కాకుండా ప్రపంచ ప్రఖ్యాతిగాంచిన నాగార్జునసాగర్, శ్రీశైలం లాంటి బహుళార్ధ సాధక ప్రాజెక్టులకు తక్కువ ధరకు సిమెంట్ అందించి రాష్ట్ర సర్వతో ముఖాభివృద్ధికి తన వంతు కృషి చేసినట్లయిందని అన్నారు.

మాచర్ల పట్టణ అభివృద్ధిలో కేసిపి పాత్ర ఎంతో ఉన్నదన్నారు వందల కుటుంబాలు ఈ సంస్థ ద్వారా లబ్ధి పొంది అభివృద్ధికి వచ్చారని తెలిపారు సాధారణ రైతు కుటుంబంలో పుట్టి ఉన్నత చదువులు చదివి ఉన్నత ఆశయాలతో చిరస్మరణీయుడు రామకృష్ణ ఆశయాలకు అనుగుణంగా నడవడమే ఆయనకు మనం ఇచ్చే నివాళి అన్నారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సాంస్కృతిక కార్యక్రమాలు అలరించాయి. కార్యక్రమంలో కెసిపి అధికారులు జి శ్రీనివాసరావు వెంకటేశ్వరరావు, యూనియన్ నాయకులు నారాయణ, శివయ్య తదితరులు పాల్గొన్నారు.

అన్యాక్రాంతమైన భూములను కాపాడాలి

భూములను పరిశీలిస్తున్న కార్మికులు

ప్రజాశక్తి-తాడేపల్లి

కెసిపి సిమెంటు ఫ్యాక్టరీకి చెందిన భూములను అన్యాక్రాంతం కాకుండా చూడాల్సిన బాధ్యత ప్రభుత్వంపై ఉందని సిమెంటు ఫ్యాక్టరీ కార్మికులు కె.స్టాలిన్, కె.యొహోషావ, ఎస్.బెనర్జీ, ఎం.ఆశీర్వాదం కోరారు. సోమవారం కార్మికులకు చెందాల్సిన భూములను అన్యాయంగా అమ్మకాలు సాగిస్తున్న బయట వ్యక్తులను అదుపులోకి తీసుకోవాలని డిమాండ్ చేశారు. ఎసిసి భూములకు హద్దుగా ఉన్న మల్లెలమ్మ వాగును దాటి అక్రమార్కులు భూములను అన్యాక్రాంతం చేశారని విమర్శించారు. కార్మికులు సోమవారం ఆ భూముల్లోకి వెళ్లి పరిశీలించారు. హద్దు రాళ్ల దాటి దొడ్డిదారిన అనధికారికంగా రిజిష్టర్ చేయించుకున్నారని, సాయిబాబా గుడి ఉన్న చోట భూములను కూడా అన్నీ హద్దులు వేశారని ఆగ్రహం వ్యక్తం చేశారు. కార్మికులకు దక్కాల్సిన ఈ భూములను సంబంధంలేని బయట వ్యక్తులు చొరబడి అక్రమార్జనకు పాల్పడ్డారని, కార్మికులకు చెందాల్సిన ఎసిసి భూములను ప్రభుత్వం ఇప్పటికైనా అమ్మి కార్మికులకు ఇవ్వాలని కోరారు. లేకుంటే న్యాయ పోరాటంతో పాటు భూముల్లోకి కూడా వెళ్లి స్వాదీనం చేసుకుంటామని హెచ్చరించారు.

ఉత్తమ మహిళ ప్రిన్సిపాల్‌గా ప్రమీలరాణి

ప్రజాశక్తి - ఎఎన్‌యు

ఆచార్య నాగార్జున విశ్వవిద్యాలయం ఫార్మసీ కళాశాల ప్రిన్సిపల్ ప్రొఫెసర్ ఆవుల ప్రమీలారాణి ఉత్తమ మహిళ ప్రిన్సిపాల్‌గా అవార్డును పొందారు. అసోసియేషన్ ఆఫ్ ఫార్మసి టీచర్స్ ఆఫ్ ఇండియా (ఎపిటిఐ) ఏపీ స్టేట్ బ్రాంచ్ ఉమెన్ ఫోరం ఈ మేరకు అవార్డును ప్రకటించింది. సుదీర్ఘకాలం నుంచి ఫార్మసీ కళాశాలకు ప్రిన్సిపాల్‌గా విధులు నిర్వహిస్తున్న ప్రమీల రాణి కళాశాల అభివృద్ధికి కృషి చేశారు. భారత ప్రభుత్వం అందించే ఎన్ఐఆర్ఎఫ్ ర్యాంకుల సాధనలో ఫార్మసీ కళాశాల జాతీయ స్థాయిలో నిలిపారు. బోధన, పరిశోధన రంగాల్లో కళాశాలను ముందుకు నడిపిస్తున్నారు. ఈ సేవలను గుర్తించిన ఏపీటీఐ ప్రమీలరాణికి అవార్డు ప్రకటించింది. ఆమెకు వర్సిటీ వీసీ పి.రాజశేఖర్ అభినందనలు తెలిపారు. శుభాకాంక్షలు తెలిపిన వారిలో రెక్టార్ ప్రొఫెసర్ పి.వరప్రసాదమూర్తి, రిజిస్ట్రార్ ప్రొఫెసర్ బి.కరుణ, సిడిసి డీన్ ప్రొఫెసర్ కె.మధుబాబు, ఓఎస్‌డి ప్రొఫెసర్ కె.సునీత, దూరవిద్య డైరెక్టర్ డాక్టర్ బి.నాగరాజు, పీజీ పరీక్షల కో-ఆర్డినేటర్ ప్రొఫెసర్ ఉదయ్ కుమార్, ఎన్ఎస్ఎస్ కో-ఆర్డినేటర్ డాక్టర్ రవిశంకర్‌రెడ్డి ఉన్నారు.

గ్లోబల్ సీ ఫుడ్ వాచ్ అడ్వైజర్‌గా సరస్వతి రాజు అయ్యర్

ప్రజాశక్తి - ఎఎన్‌యు

ఆచార్య నాగార్జున విశ్వవిద్యాలయంలోని సోషియాలజీ సోషల్ వర్క్ విభాగం ప్రొఫెసర్ ఆచార్య సరస్వతి రాజు అయ్యర్ ప్రతిష్టాత్మక గ్లోబల్ సి ఫుడ్ వాచ్ సోషల్ సస్టైనబిలిటీ అడ్వైజరీ గ్రూపులో సభ్యులుగా నియమితులయ్యారు. అమెరికాలోని ఈ సంస్థ మాంటేరి బే అక్వేరియం సి ఫుడ్ వాచ్ నాణ్యమైన సముద్ర ఉత్పత్తులు, ఆక్వా కల్చర్, ఫిషింగ్ పద్ధతులను మెరుగుపరచడంలో కార్యకలాపాలు కొనసాగిస్తుంది. అంతర్జాతీయ స్థాయిలో ఈ సంస్థకు దక్షిణాఫ్రికా, స్పెయిన్, చైనా, ఇటలీ, స్కాట్లాండ్, ఇండోనేషియా, వియత్నం, చిల్లి వంటి దేశాల సహాయ సహకారాలు ఉన్నాయి. ఈ సంస్థ తరపున అకడమిక్ కార్యక్రమాలు నిర్వహణ, పరిశోధనలు నిర్వహించేందుకు సోషల్ సైన్సెస్ విభాగం నుంచి ఆచార్య సరస్వతి రాజు అయ్యర్ కొనసాగనున్నారు. ఇప్పటికే సభ్యత్వం ఉన్న ఆమెకు మరో రెండేళ్ల తన హోదాను కొనసాగిస్తూ సంస్థ ప్రతినిధులు ధ్రువపత్రం పంపారు. ఈ సంస్థకు అంతర్జాతీయ ఇనిస్టిట్యూట్ ఆఫ్ నాలెడ్జ్ మేనేజ్మెంట్ పరిశోధన ప్యానెల్‌లో సలహాదారుగా సరస్వతి రాజ్ అయ్యర్ విధులు నిర్వహించనున్నారు. ఆమెకు వర్సిటీ వీసీ పి.రాజశేఖర్ అభినందనలు తెలిపారు.

పెమ్మసాని చంద్రశేఖర్ సమక్షంలో

500 మంది వైసిపి నుండి టిడిపిలో చేరిక

ప్రజాశక్తి - తుళ్లూరు

రాజధాని అమరావతిలోని 500 మంది వైసిపిని వీడి గుంటూరు టిడిపి ఎంపీ అభ్యర్థి పెమ్మసాని చంద్రశేఖర్, తాడికొండ నియోజకవర్గ టిడిపి ఎమ్మెల్యే అభ్యర్థి తెనాలి శ్రావణ్ కుమార్ ఆధ్వర్యంలో సోమవారం టిడిపిలో చేరారు. చంద్రశేఖర్, శ్రావణ్‌కుమార్ తుళ్లూరులో టిడిపి కార్యాలయాన్ని ప్రారంభించారు. అమరావతి జేఏసీ నేతలు, రైతులు, మహిళలు ఆయనను చంద్రశేఖర్‌ను సత్కరించారు. మందడం, తాళ్లాయపాలెం గ్రామానికి చెందిన కొండేపాటి సతీష్ చంద్ర, బెజవాడ రమేష్‌బాబు నేతృత్వంలో 500 మంది వైసిపి నుండి టిడిపిలో చేరడంతోపాటు టిడిపి, జనసేన కార్యకర్తలు బైక్ ర్యాలీ చేశారు. ఈ సందర్భంగా జరిగిన సభలో చంద్రశేఖర్ మాట్లాడుతూ రాజధాని ప్రాంత ప్రజలు అమరావతి కోసం చేస్తున్న పోరాటం మరువలేదని, వారికి అండగా ఉంటానని అన్నారు. వచ్చే ఎన్నికల్లో టిడిపి ఘన విజయం సాధిస్తుందని చెప్పారు.

కెఎల్‌యు న్యాయ కళాశాల విద్యార్థుల సర్వే

ప్రజాశక్తి - తాడేపల్లి రూరల్

కెఎల్ డీమ్డ్ యూనివర్సిటీలో ఇటీవల కాలంలో ఏర్పాటు చేసిన ప్రోబోనో క్లబ్ ఆధ్వర్యంలో కెఎల్‌యు న్యాయ కళాశాల విద్యార్థులు సోమవారం గుండిమెడ గ్రామంలో న్యాయ సమస్యల పట్ల సర్వే నిర్వహించారు. వృద్ధులకు పింఛన్ల పంపిణీలో ఎదురవుతున్న ఆటంకాలు, ఆర్టీసీ బస్సుల అసౌకర్యం, విద్యుత్తు సరఫరాలో సమస్యలు, భార్యాభర్తల వివాదాలు వంటి పలు రకాల సమస్యలు విద్యార్థుల దృష్టికి వచ్చినట్లు న్యాయ కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ కెఐ పవన్ కుమార్ తెలిపారు. గ్రామీణ ప్రాంతాల్లో ప్రజలకు న్యాయ సేవలు అందించేందుకు గాను న్యాయ కళాశాలకు చెందిన సుమారు 180 మంది విద్యార్థులు తమ నైపుణ్యాలను అభివృద్ధి పరుచుకునే ప్రక్రియలో భాగంగా సర్వే చేశారన్నారు. భార్యాభర్తల వివాదాలను పరిష్కరించేందుకు గాను వచ్చే ఆదివారం గ్రామ పెద్దలు, హైకోర్టు ప్రభుత్వ న్యాయవాది సమక్షంలో సమస్య పరిష్కారాల కోసం పరిష్కార వేదిక ఏర్పాటు చేయనున్నట్లు తెలిరిపారు. వృద్ధుల పింఛను సమస్య పరిష్కారానికి సమాచార హక్కు చట్టం ద్వారా వివరాలను రాబట్టి పింఛను వచ్చేలా కృషి చేస్తారన్నారు. గ్రామానికి బస్సు సదుపాయం లేకపోవడంపై ఆర్టీసీ డిపో మేనేజర్లకు లేఖలు రాస్తారన్నారు. విద్యార్థుల తోపాటు న్యాయ కళాశాల విభాగాధిపతి విజయసుధా, డాక్టర్ కామసాయి, డాక్టర్ పి.శైలజా, అధ్యాపకులను వర్శిటీ వైస్ ఛాన్సలర్ డాక్టర్ జి.పార్ధసారదివర్మ, ప్రో విసిలు డాక్టర్ ఏవీఎస్ ప్రసాద్, డాక్టర్ ఎన్ వెంకట్రావు, రిజిస్ట్రార్ డాక్టర్ కె.సుబ్బారావు, ఎంహెచ్ఎస్‌డి డాక్టర్ ఎం.కిషోర్‌బాబు అభినందించారు.

పోలింగ్ కేంద్రాల మార్పులకు ప్రతిపాదనలు

సమావేశంలో మాట్లాడుతున్న కలెక్టర్

ప్రజాశక్తి-గుంటూరు

జిల్లాలో ఆగ్జలరీ పోలింగ్ కేంద్రాల ఏర్పాటు, శిథిలమైన, కనీస వసతులు లేని భవనాల్లో ఉన్న పోలింగ్ కేంద్రాల మార్పులకు ఎన్నికల సంఘం నిర్దేశించిన మార్గదర్శకాల ప్రకారం ప్రతిపాదనలు సిద్ధం చేసినట్లు జిల్లా కలెక్టర్ ఎం.వేణుగోపాల్‌రెడ్డి తెలిపారు. సార్వత్రిక ఎన్నికల సన్నద్ధత ఏర్పాట్లపై రాజకీయ పార్టీల ప్రతినిధులతో ప్రత్యేక సమావేశం కలెక్టరేట్‌లో సోమవారం నిర్వహించారు. కలెక్టర్ మాట్లాడుతూ మాట్లాడుతూ జిల్లాలో పోలింగ్ కేంద్రాలు మార్పులు, ఈవీఎంల డిస్టిబ్యూషన్, రిసెప్షన్ సెంటర్లు, స్ట్రాంగ్ రూంలు, కౌంటింగ్ కేంద్రాల ఏర్పాటు ప్రతిపాదనలను రాజకీయపార్టీల ప్రతినిధులకు తెలియచేసి వారి సూచనలు తీసుకుని తుది ప్రతిపాదనలను రాష్ట్ర కార్యాలయానికి పంపించాల్సి ఉందన్నారు. పోలింగ్ కేంద్రంలో 1450 ఓటర్లు కంటే ఎక్కువుగా ఉంటే ఆగ్జలరీ పోలింగ్ కేంద్రం ఏర్పాటుకు, శిథిలావస్థలో, కనీస వసతులు లేని భవనాల్లోని పోలింగ్ కేంద్రాలను సమీపంలోని భవనాల్లో మార్చుతూ ప్రతిపాదనలు సిద్ధం చేశామన్నారు. తాడికొండ నియోజకవర్గం ఫిరంగిపురం మండలంలోని బేతపూడిలో పోలింగ్ కేంద్రం ఏర్పాటుపై ఈఆర్వో ద్వారా ప్రతిపాదనలు తీసుకొని ఎన్నికల సంఘానికి పంపుతామని చెప్పారు. పోలింగ్ కేంద్రాలపై రాజకీయ పార్టీలు అందించిన సూచనలను మరోసారి పరిశీలించి ఎన్నికల సంఘం మార్గదర్శకాల ప్రకారం చర్యలు తీసుకోవాలని ఈఆర్వోలను ఆదేశించారు. సమావేశానికి రాజకీయ పార్టీల నుండి ఆప్ నాయకులు డాక్టర్ టి.సేవాకుమార్, బిఎస్‌పి నాయకులు సిహెచ్.వాసు, కాంగ్రెస్ నాయకులు బి.సునీల్, టిడిపి నాయకులు తెనాలి శ్రావణ్‌కుమార్, వైసిపి నాయకులు అత్తోట జోసఫ్ కుమార్ హాజరయ్యారు. జేసీ జి.రాజకుమారి, నగర కమిషనర్ కీర్తి చేకూరి, తెనాలి సబ్ కలెక్టర్ ప్రఖార్‌జైన్, డిఆర్ఒ పి.రోజా, స్పెషల్ డిప్యూటీ కలెక్టర్లు లక్ష్మీకుమారి, గంగరాజు, ఆర్‌డిఒ శ్రీకర్, నగర అదనపు కమిషనర్ రాజ్యలక్ష్మీ పాల్గొన్నారు.

రాజకీయ పార్టీల నాయకులతో కమిషనర్ సమావేశం

గుంటూరు తూర్పు, పశ్చిమ నియోజకవర్గాల్లో పోలింగ్ కేంద్రాల చిరునామాలు, పేరు మార్పులను రాజకీయ పార్టీల నాయకులు గమనించాలని, జిల్లా ఎన్నికల అధికారి ఆమోదం అనంతరం వాటిని ప్రకటిస్తామని నగర కమిషనర్, తూర్పు నియోజకవర్గ ఈఆర్ఓ కీర్తి చేకూరి తెలిపారు. సోమవారం కమిషనర్ చాంబర్‌లో ఎన్నికల సంఘం గుర్తింపు పొందిన రాజకీయ పార్టీల ప్రతినిధులతో పోలింగ్ కేంద్రాల చిరునామా, పేరు మార్పులపై ప్రత్యేక సమావేశం జరిగింది. గతంలోని పోలింగ్ కేంద్రాల్లో కొన్ని భవనాలు తొలగించడం, కొన్ని పేర్లు మార్చడం, మరికొన్ని మరమ్మతులకు గురవటం వల్ల కొన్ని పోలింగ్ కేంద్రాల మార్పులు చేసినట్లు చెప్పారు. తూర్పు నియోజకవర్గంలో 8 పోలింగ్ కేంద్రాలను చిరునామా మార్చామని, మరో 7 పోలింగ్ కేంద్రాల పేర్లు మార్చినట్లు చెప్పారు. పశ్చిమ నియోజకవర్గంలో 2 పోలింగ్ కేంద్రాల చిరునామాలు, 11 కేంద్రాల పేర్లు మార్చినట్లు తెలిపారు. కలెక్టర్ ఆమోదం తర్వాత ఆయా మార్పులను ప్రకటిస్తామన్నారు. సమావేశంలో అదనపు కమిషనర్, పశ్చిమ ఈఆర్ఓ కె.రాజ్యలక్ష్మీ, సూపరిండెంట్లు సాంబశివరావు, పద్మ వివిధ పార్టీల నాయకులు పాల్గొన్నారు.

జిల్లా పవర్ లిఫ్టింగ్ జట్ల ఎంపిక

ప్రజాశక్తి - మంగళగిరి

గుంటూరు జిల్లా పవర్ లిఫ్టింగ్ అసోసియేషన్ ఆధ్వర్యంలో మంగళగిరి ఫిట్ జోన్లో జరిగిన జిల్లా సీనియర్ మెన్ అండ్ ఉమెన్ క్లాసిక్ పవర్ లిఫ్టింగ్ టీం సెలక్షన్ పోటీలు ఆదివారం జరిగాయి. ఎంపికైన వివరాలను సోమవారం వెల్లడించారు. పురుషుల జట్టుకు హెచ్ రమేష్ (గుంటూరు), వై.హర్షవర్ధన్ (తెనాలి), ఎల్.దినేష్ (గుంటూరు), ఎస్.కె అష్రఫ్ అలీ (గుంటూరు), రామ్ కుమార్ (మంగళగిరి), ఎస్.కౌశిక్ (తెనాలి), జి.రాజా దత్తు (గుంటూరు), పి.దేవేందర్‌రెడ్డి (తెనాలి), ఎం.అభిషేక్ (గుంటూరు) ఎంపికయ్యారు. మహిళల జట్టుకు ఎం.షానున్ (తెనాలి), వి.రేవతి (తెనాలి), విఎల్ వినయ్‌శ్రీ (తెనాలి), ఎం.నాగదివ్య (తెనాలి), బి.చంద్రిక (మంగళగిరి) ఎంపికైనట్లు జిల్లా పవర్ లిఫ్టింగ్ అసోసియేషన్ అధ్యక్షులు కె.విజయభాస్కరరావు, ప్రధాన కార్యదర్శి షేక్ సంధాని తెలిపారు. ఎంపికైన జట్లు 10వ తేదీ విశాఖపట్నంలో జరిగే ఆంధ్రప్రదేశ్ పవర్ లిఫ్టింగ్ అసోసియేషన్ ఆధ్వర్యంలో జరిగే రాష్ట్ర సీనియర్ మెన్ అండ్ ఉమెన్ పవర్ లిఫ్టింగ్ క్లాసిక్ పోటీల్లో గుంటూరు జిల్లా తరుపున పాల్గొంటారని తెలిపారు. పురుషుల జట్టు కోచ్‌గా షేక్ సంధాని, మేనేజర్‌గా గుమ్మడి వెంకటేశ్వరరావు, ఉమెన్ టీం కోట్‌గా కె.విజయ భాస్కరరావు, మేనేజర్‌గా ఘట్టమనేని సాయిరేవతి నియమితులయ్యారు.

7న టి10 క్రికెట్ జట్లకు ఎంపికలు

ప్రజాశక్తి-గుంటూరు

పెదకాకాని మండలం, వెనిగళ్ల గ్రామంలోని సచివాలయం -2 ఎదురుగా ఉన్న బ్రహ్మారంబ పురం కాలనీ గ్రౌండ్స్‌లో టి 10 క్రికెట్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఈనెల 7వ తేదీన టి10 క్రికెట్ జట్ల ఎంపికలు నిర్వహిస్తున్నట్లు అసోసియేషన్ జిల్లా కార్యదర్శి తిరుపతిరావు సోమవారం ఒక ప్రకటనలో తెలిపారు. అండర్-14, అండర్-17 బాలల విభాగంలో ఎంపికలు ఉంటాయన్నారు. ఇందులో ప్రతిభ చూపిన క్రీడాకారులను తదుపరి పోటీలకు పంపనున్నట్లు చెప్పారు. ఆసక్తి ఉన్న క్రీడాకారులు ఫొటో, ఆధార్ కార్డు కాపీతో హాజరు కావాలని పేర్కొన్నారు. అదనపు సమాచారం కోసం 6304881562, 9490146113 నంబర్లలో సంప్రదించాలని సూచించారు.

ప్రతిరోజూ కేన్సర్ స్క్రీనింగ్ పరీక్షలు

ప్రజాశక్తి-గుంటూరు జిల్లా ప్రతినిధి

ప్రభుత్వ ఆసుపత్రి నాట్కో కేన్సర్ కేంద్రం లో మహిళా దినోత్సవం పురస్కరించుకుని కేన్సర్ అవగాహన, స్క్రీనింగ్ టెస్టులు నిర్వహిస్తున్నారు. ఈ కార్యక్రమం ఈ నెల ఒకటో తేదీ నుంచి ఏడో తేదీ వరకు జరగనున్నాయి. ఈ సందర్భంగా ప్రభుత్వ ఆసుపత్రి నాట్కో కేన్సర్ కేంద్రంలో సోమవారం ప్రత్యేకంగా ప్రివెంటివ్ ఆంకాలజి విభాగాన్ని ప్రారంభించ్చినట్లు ఆసుపత్రి సూపరింటెండెంట్ డాక్టర్ కిరణ్ కుమార్ తెలిపారు. కేన్సర్ లక్షణాలున్నట్లు అనుమానం వస్తే వెంటనే ఓపీ వద్దకు వచ్చి స్క్రీనింగ్ పరీక్షలు చేయించుకోవాలని చెప్పారు. ప్రభుత్వ ఆసుపత్రి క్యాన్సర్ కేంద్రంలో ప్రతిరోజూ ఓపీని ఏర్పాటు చేసినట్లు తెలిపారు. ఇంతవరకు క్యాన్సర్ విభాగంలో ప్రివెంటివ్ ఆంకాలజి విభగాన్ని ఏర్పాటు చేయలేదని, తొలిసారిగా ఇక్కడ ఏర్పాటు చేశామని చెప్పారు. కార్యక్రమంలో కేన్సర్ వైద్య నిపుణులు డాక్టర్ దుర్గప్రసాద్, డాక్టర్ శివరామకృష్ణ, డాక్టర్ జాహ్నవి, డాక్టర్ వెంకటరెడ్డి, సివిల్ సర్జన్ ఆర్ఒంఒ డాక్టర్ సతీష్ కుమార్, నర్సింగ్ సూపరింటెండెంట్ గంగమ్మ పాల్గొన్నారు.

77 బస్తాల రేషన్ బియ్యం స్వాధీనం

ప్రజాశక్తి-వినుకొండ

అక్రమంగా తరలిస్తున్న ప్రజా పంపిణీ బియ్యాన్ని విజిలెన్స్ అధికారులు దాడులు చేసి పట్టుకున్నారు. విజిలెన్స్ అండ్ ఎన్ఫోర్స్మెంట్ ఇన్స్పెక్టర్ ఎస్ శ్రీనివాస్ రెడ్డి తెలిపిన వివరాల ప్రకారం వినుకొండ ప్రాంతంలో అక్రమంగా ప్రజా పంపిణీ బియ్యాన్ని తరలిస్తున్నారని సమాచారం మేరకు విజిలెన్స్ ఎన్ఫోర్స్మెంట్ ఇన్స్పెక్టర్ జనరల్ ఆదేశాల మేరకు సోమవారం దాడులు నిర్వహించడం జరిగిందన్నారు.

వినుకొండ మండలం విఠంరాజుపల్లి గ్రామం వద్ద అక్రమంగా రేషన్ బియ్యం టాటా ఏస్ వాహనంలో తరలిస్తుండగా తనిఖీ చేసి గుర్తించడం జరిగిందన్నారు. స్టేట్ సివిల్ సప్లై కార్పొరేషన్ ముద్రలు కలిగిన 77 బస్తాల పిడిఎస్ బియ్యాన్ని , టాటా ఎస్ వాహనాన్ని స్వాధీనం చేసుకొని వాహన యజమాని కోటకొండ నాగరాజుపై కేసు నమోదు చేయడం జరిగింది. బియ్యం వాహనం వినుకొండ సి ఎస్ డి టి కి అప్పగించి 6 ఏ కేసు నమోదు చేశామని తెలిపారు. తనిఖీల్లో డిప్యూటీ తాసిల్దార్ విద్యాసాగర్ సిబ్బంది గోపిరెడ్డి, శ్రీరామ్ మూర్తి పాల్గొన్నారు.

హత్య కేసులో నలుగురు అరెస్టు

వివరాలు వెల్లడించిన రూరల్ సీఐ సుధాకర్

ప్రజాశక్తి-వినుకొండ

చేతబడి చేసి తన తండ్రిని చంపాడని అనుమానంతో సుపారి ఇచ్చి అతి కిరాతకంగా హత్య చేయించారు. ఈ సంఘటన గత నెల 21న ఈపూరు మండలం అగ్ని గుండాల వద్ద జరిగింది. సోమవారం వినుకొండ రూరల్ సీఐ సుధాకర్ వెల్లడించిన వివరాల ప్రకారం. అగ్నిగుండాల వద్ద భూక్య తులసీరామ్ నాయక్ హత్య కేసులో కాకినాడ చెందిన ఎర్రబెల్లి గంగ, బొల్లాపల్లి కి చెందిన గంగిరెడ్డి నాగిరెడ్డి, మాలపాడు చెందిన శివానాయక్, గంగుల పాలెం కు చెందిన జలుబుల రామాంజులను అరెస్ట్ చేయడం జరిగిందని తెలిపారు. బొల్లాపల్లి మండలం మాలపాడుకి చెందిన భూక్య తులసి రామ్ నాయక్ (37) కౌలు రైతు కాగా ఈపూరు మండలం అగ్నిగుండాలలో పొలం కౌలుకు తీసుకొని వ్యవసాయం చేసుకుంటూ రోజు విచక్ర వాహనంపై వెళ్లి వచ్చేవాడిని తెలిపారు. గ్రామానికి చెందిన శివానాయక్ తండ్రిని గతంలో తులసి రామ్ నాయక్ చేతబడి చేసి చంపాడని నెపంతో తులసి నాయకులు చంపుతానని శబదం చేయడం జరిగిందన్నారు. దీనిలో భాగంగా శివా నాయక్ తులసి రామ్ నాయకుడు హత్య చేసేందుకు గంగిరెడ్డి నాగిరెడ్డిని కలిసి తన తండ్రిని చేతబడి చేసి చంపిన తులసీ రామ్నాయకుని చంపాలని, హత్య చేసేవారు ఉంటే సుపారీ ఇస్తానని అనడంతో నాగిరెడ్డి ద్వారా నేర చరిత్ర కలిగిన కాకినాడకు చెందిన ఎర్రబెల్లి గంగకు మూడు లక్షలు సుఫారి ఇప్పించి కొన్ని రోజుల పాటు రెక్కి వేసి అగ్నిగుండాల నుండి ద్విచక్ర వాహనం పై వస్తున్న తులసీరామ్ ను కర్రతో దాడి చేసి హత్య చేసి సుపారి ఇచ్చిన వారికి గుర్తుగా మృతుని కుడిచేతి బ్రొటన వేలును నరికి అప్పగించడంతో సుపారి నగదు ఇచ్చినట్లు తమ విచారణలో తేలిందన్నారు. నలుగురు వ్యక్తులను సోమవారం కొండ్రముట్ల జంక్షన్ వద్ద అదుపులోకి తీసుకొని అరెస్టు చేశామన్నారు. హత్య కేసు ఛేదించడంలో బండ్లమోటు, ఈపూరు శావల్యాపురం ఎస్సైలు సహకరించినట్లు తెలిపారు.

ఉద్యోగ మోసాలపై ఫిర్యాదులు

ప్రజాశక్తి-పల్నాడు జిల్లా

జగనన్నకు చెబుదాం కార్యక్రమంలో ఆస్థి, కుటుంబ, ఉద్యోగ మోసాలపై అధిక ఫిర్యాదులు వస్తున్నాయని జిల్లా ఎస్పీ వై.రవి శంకర్ రెడ్డి అన్నారు. జిల్లా పోలీస్ కార్యాలయంలో నిర్వహించిన జగన్నన్నకు చెబుదాం కార్యక్రమంలో పాల్గొన్న ఎస్పీ ప్రజల నుండి ఫిర్యాదులు స్వీకరించారు. స్పందన కార్యక్రమానికి వచ్చే ప్రజ లకు అనుమాల శెట్టి వెంకట సీతా రామయ్య, అనుమాల శెట్టి వెంకట మల్లేశ్వరరావు ల సహకారంతో అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. కార్యక్రమంలో అదనపు ఎస్పి(అడ్మిన్) ఆర్. రాఘవేంద్ర, ఏఆర్ అదనపు ఎస్పి డి రామచంద్ర రాజు, దిశ డీఎస్పీ ఎం.సుధాకరరావు, నరసరావుపేట డిఎస్పి విఎస్ఎన్ వర్మ, ఆర్.ఐ లు సీఐలు,ఎస్సైలు పాల్గొన్నారు.

గురజాల మండలం పులిపాడుకి చెందిన మహిళకు వివాహం సమయంలో తల్లిదండ్రులు ఒక ఎకరం పొలం పసుపు కుంకం కింద ఇస్తామని చెప్పారని, పదేళ్ల

అర్జిదారులతో మాట్లాడుతున్న ఎస్పీ

గడుస్తున్నా ఇవ్వకపోవడంతో ఈ విషయమై అడిగేందుకు ఇంటికి వెళ్లగా సోదరి ఆమె భర్త తిట్టి కొట్టారని తనకు న్యాయం చేయాలని ఫిర్యాదు చేశారు.

వెల్దుర్తి మండలం బోదెలవీడుకి చెందిన మహిళ బీటెక్ అనంతరం ఉద్యోగం కోసం ఆన్లైన్లో ఒక ప్రయివేటు కంపెనీలో ఉద్యోగం పొందగా ఆమెకు అసైన్ చేసిన ప్రాజెక్టు వర్క్ లో పని విషయంలో తప్పు చేసిందని పలు దపాలుగా రూ 19 లక్షలు కట్టించుకున్నా రని ఆ డబ్బులు తిరిగి ఇవ్వకుండా తనని మోసం చేశారని తనకు న్యాయం చేయా లని వేడుకున్నారు.

మాచవరం మండలం వెల్లంపల్లి కి చెందిన కారుకోళ్ల వంశీ హైదరాబాదులో ఉద్యోగం ఇస్తానని చెప్పిన మరో వ్యక్తికి రూ 2 లక్షలు అలాగే తన స్నేహితుని వద్ద నుండి రూ 1.50 లక్షలు ఇప్పించగా ఇప్పటివరకు ఉద్యోగం ఇప్పించకుండా డబ్బులు తిరిగి ఇవ్వకుండా ఇబ్బంది పెడుతున్నాడని న్యాయం చేయాలని కోరారు.

'నవోదయం'తో ఉపాధి అవకాశాలు

ప్రజాశక్తి-పల్నాడు జిల్లా

లబ్ధిదారునికి వాహనం తాళాలు అందజేస్తున్న కలెక్టర్

నవోదయం కార్యక్రమం ద్వారా జిల్లాలో ఉన్న పేద ఎస్సీ,ఎస్టీ యువతకు ఉపాధి అవకాశాలు కల్పించడమే లక్ష్యమని జిల్లా కలెక్టర్ శివ శంకర్ లోతేటి అన్నారు. సోమవారం నవోదయ కార్యక్రమంలో భాగంగా 'జగనన్న బడుగు వికాసం' పథకం కింద రెంటచింతల మండలం తుమ్మకోట గ్రామానికి చెందిన రెంటపాళ్ల కోటేశ్వరావుకు స్విఫ్ట్ డిజైర్ కారును తుమ్మకోట యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా బ్రాంచ్ మేనేజర్ సురేష్ కుమార్ మంజూరు చేశారు. జగనన్న బడుగు వికాసం పథకం ద్వారా లబ్ధిదారునికి మంజూరైన కారు తాళాలను అందజేశారు. కార్య క్రమంలో నవోదయం నోడల్ అధికారి సంజీవరావు,జిల్లా పరిశ్రమల శాఖ అధికారి వెంకటేశ్వరరావు, డి.ఆర్.డి.ఏ పిడి బాలు నాయక్ పాల్గొన్నారు.

మృతుని కుటుంబానికి పొలం, స్థలం మంజూరు

నకరికల్లు మండలం గుత్తికొండ గ్రామం వద్ద ఇటీవల సజీవ దహనానికి గురైన దార్ల సాంబశివరావు కుటుంబ జీవనోపాధికై దరఖాస్తు చేసుకున్నారు. ఈ నేపథ్యంలో కలెక్టర్ శివ శంకర్ లోతేటి సోమవారం నరసరావుపేటలోని కలెక్టర్ కార్యాలయంలోని స్పందన స్పందన సమా వేశ మందిరంలో 1 ఎకరా పొలము, 3 సెంట్ల ఇంటి స్థల పత్రాలను మతుడు సాంబశివరావు భార్యకు అందజేశారు. జాయింట్ కలెక్టర్ శ్యాం ప్రసాద్, జిల్లా రెవిన్యూ అధికారి కె.వినాయకం, ట్రైనీ కలెక్టర్ కల్పశ్రీ, జిల్లా సూక్ష్మ సేద్య అధికారి సిహెచ్ ఆంజనేయులు తదితరులు పాల్గొన్నారు.

కానిస్టేబుల్ గోపిరెడ్డికి పోలీసు లాంఛనాలతో అంత్యక్రియలు

ప్రజాశక్తి-పల్నాడు జిల్లా

గాలిలోకి కాల్పులు జరిపి నివాళులర్పిస్తున్న పోలీసులు

ఆర్టీసీ బస్సు ఢీకొన్న ఘటనలో మృతి చెందిన కానిస్టేబుల్ శవనం గోపిరెడ్డి అంత్య క్రియలు సోమవారం బాపట్ల పట్టణం ఉప్పెంˇపాలెంలో పోలీసు లాంఛనాలతో నిర్వహించారు. పల్నాడు జిల్లా ఎస్పీ వై.రవిశంకర్ రెడ్డి ఆదేశాల మేరకు రోడ్డు ప్రమాదంలో మృతి చెందిన ఏ. ఆర్ కానిస్టేబుల్ గోపిరెడ్డి మృత దేహానికి పల్నాడు జిల్లా ఏఆర్ డిఎస్పీ జి.ఎం గాంధీ సిబ్బందితో కలిసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా పల్నాడు జిల్లా పోలీస్ శాఖ తరపున మట్టి ఖర్చుల నిమిత్తం రూ.25 వేల చెక్కును అతని కుటుంబ సభ్యులకు అందజేశారు. పోలీస్ శాఖ తరపున ఏఆర్ కానిస్టేబుల్ కుటుంబానికి పోలీసు శాఖ నుండి రావాల్సిన అన్ని బెనిఫిట్స్ ను సకాలంలో అందజేస్తామని ,గోపిరెడ్డి కుటుంబానికి అండగా ఉంటామని కుటుంబ సభ్యులకు హామీ ఇచ్చారు. కార్యక్రమంలో ఏఆర్ డిఎస్పి జిఎం గాంధీ ఆర్ ఐ ఎల్ గోపీనాథ్ పోలీస్ అసోసియేషన్ ప్రెసిడెంట్ మాణిక్యాలరావు సిబ్బంది పాల్గొన్నారు.

గోపిరెడ్డి మృతి బాధాకరం: ఎమ్మెల్యే పిన్నెల్లి

ప్రభుత్వ విప్ మాచర్ల శాసనసభ్యులు పిన్నెల్లి రామకృష్ణారెడ్డి వ్యక్తిగత గన్ మెన్ గోపిరెడ్డి మృతిపై ఆయన, వైఎస్ఆర్సిపి రాష్ట్ర యువజన విభాగం ఉపాధ్యక్షులు పిన్నెల్లి వెంకటరామిరెడ్డి దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. రామకృష్ణారెడ్డి, వెంకటరామిరెడ్డి సోమవారం గోపిరెడ్డి స్వగ్రామా నికి వెళ్లి అతని పార్థివ దేహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. కుటుంబ సభ్యులకు రూ.5 లక్షల ఆర్థిక సహాయం అందజేశారు.

కారంపూడి ప్రెస్క్లబ్ నూతన కార్యవర్గం ఏర్పాటు

ప్రజాశక్తి -కారంపూడి

కారంపూడి ప్రెస్ క్లబ్ నూతన కార్యవర్గ సమావేశం ఇటీవల జరిగింది. ప్రెస్ క్లబ్ అధ్యక్షునిగా సీనియర్ పాత్రికేయులు, సీనియర్ ఏపియుడబ్లుజే సభ్యులు సాక్షి విలేకరి దేవిశెట్టి. శ్రీనివాసరావును ప్రధాన పత్రిక జర్నలిస్టులు ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఈ నేపథ్యంలో కార్యవర్గాన్ని ఏర్పాటు చేశారు. ప్రెస్ క్లబ్ ప్రధాన కారదర్శిగా కోట. రవికుమార్, గౌరవ అధ్యక్షులుగా షేక్. మగ్బుల్ జానీ భాషా, ఉపాధ్యక్షునిగా పేమ్మసాని. కొండలు, నూనె. శ్రీనివాసరావు, కోశాధికారిగా కోనేటి. వెంకటరామయ్య, గౌరవ సలహాదారునిగా సురేపల్లి. కోటేశ్వరరావు, పంగుళూరి. బుచ్చిబాబు, యాదవరపు. కోటేశ్వరరావు, సహాయ కార్యదర్శిగా అవుకు. ప్రసాద్, లీగల్ అడ్వైజర్ గా మైలా. శ్రీనివాసరావు మరికొంతమంది మీడియా మిత్రులను కమిటీ సభ్యులుగా ఎన్నుకొని నూతన కార్యవర్గాన్ని ఏర్పాటు చేయడం జరిగిందని ప్రెస్ క్లబ్ సెక్రటరీ కోట. రవి తెలిపారు. ఎన్నికైన నూతన ప్రెస్ క్లబ్ ప్రమాణస్వీకార కార్యక్రమం త్వరలో నిర్వహించనున్నట్లు చెప్పారు. పల్నాడు జిల్లాలో మాచర్ల నియోజక వర్గంలో సీనియర్ పాత్రికేయులను గుర్తించి సన్మాన కార్యక్రమన్ని ఏర్పాటు చేయనున్నట్లు చెప్పారు.

బూత్ కమిటీ సమావేశంలో మాట్లాడుతున్న మంత్రి అంబటి రాంబాబు

బూత్ కమిటీలే కీలకంగా వ్యవహరించాలి

ప్రజాశక్తి-సత్తెనపల్లి టౌన్

ఎన్నికల సమయంలో పోల్ మెనేజ్మెంట్లో బూత్ కమిటీలు కీలక పాత్రను పోషించాలని రాష్ట్ర మంత్రి అంబటి రాంబాబు అన్నారు . సోమవారం స్థానిక వైసిపి కార్యాలయంలో నియోజకవర్గం స్థాయిలో ఏర్పాటు చేసిన బూత్ కమిటీ సభలో ఆయన ముఖ్యఅతిథిగాపాల్గొని ప్రసంగించారు. పోలింగ్ సమయంలో బూత్ కమిటీలుప్రత్యేక శ్రద్ధతో జాగ్రత్త వహించాలని,ప్రతిబూత్ పరిధిలో ప్రతి ఓటరుపై దృష్టి సారించి సంక్షేమ పథకాలను వారికి వివరించాలని రాంబాబు సూచించారు. గ్రామాల్లో చిన్న విభేదాలు వీడి ఐక్యంగా పనిచేయాలని అన్నారు. కార్యక్రమంలో నాలుగు మండలాల కన్వీనర్లు,పార్టీశ్రేణులు పాల్గొన్నాయి.

సైదా సాహెబ్కు ఘన నివాళి

ప్రజాశక్తి-సత్తెనపల్లి రూరల్ : వ్యవసాయ సమస్యలుపై సైదా సాహెబ్ పోరాడారని సిపిఎం నాయకులు రావూరి పూర్ణచంద్రరావు అన్నారు.సత్తెనపల్లి మండలం ఫణిదం గ్రామంలో సిపిఎం గ్రామ శాఖ ఆధ్వర్యంలో షేక్ సైదా సాహెబ్ 28వ వర్ధంతి సభా సోమవారం రాత్రి నిర్వహించారు .ఈ కార్యక్రమానికి సిపిఎం సీనియర్ నాయకులు షేకు హుస్సేన్నా అధ్యక్షత వహించారు . ఈసందర్భంగా రావూరి పూర్ణచంద్ర

మాట్లాడుతూ షేక్ సైదా సాహెబ్ చిన్నతనం నుండి కమ్యూనిస్టు పార్టీ సభ్యులుగా ఉండే వారని గ్రామంలో జరిగిన అనేక పోరాటాల్లో ముందు నిలబడేవారని అన్నారు. కడవరకు వ్యవసాయ కూలీల సమస్యలపై పోరాడారని గ్రామంలో పార్టీ అభివద్ధికి ఎంతగానో కృషిచేశారని అన్నారు. సైదా సాహెబ్ స్మారక స్థూపం వద్ద ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. శాఖ కార్యదర్శి వంగర తులసీరామ్ గన్నవరపు శివాజీ నాగేశ్వరరావు జాను పాల్గొన్నారు

వందశాతం పన్నులు వసూలు చేయాలి

ప్రజాశక్తి-పల్నాడుజిల్లా : గ్రామాల్లో ఇంటి,నీటి ఇతర పన్నులు 100 శాతం వసూలు చేయాలని డివిజనల్ పంచాయితీ అధికారి డాక్టర్ పుట్టా రమణయ్య అన్నారు. పల్నాడు జిల్లా కేంద్రం నరసరావుపేట మండల పరిషత్ కార్యా లయ సమావేశ మందిరంలో సోమవారం మండల కేంద్రం ముప్పాళ్ళ గ్రామపంచాయతీ కార్యదర్శులతో మండల విస్తరణ అధికారులతో సమా వేశం నిర్వహించారు. డాక్టర్ పుట్టా రమణయ్య ఇంటి పన్ను వసూలు ,ఇతర పన్నుల వసూలు పై సమీక్ష సమావేశం నిర్వ హించారు. పన్ను వసూలు విషయంలో వెనుకబడిన పంచాయతీ కార్యదర్శులకు లక్ష్యా లను నిర్దేశించి ఈ నెల మార్చి 15వ తేదీ లోగా 100 శాతం వసూలు చేయాలని ఆదేశించారు.

నీటి ఎద్దడి నివారణకు చర్యలు చేపట్టండి

ప్రజాశక్తి-మాచర్ల : స్థానిక ఎర్రగడ్డ ప్రాంతంలో ప్రజలకు నీటి ఎద్దడి ఉన్నట్లు సమాచారం రావటంతో మున్సిపల్ కమీషనర్ దేవళ్ళ వెంకటదాసు సోమవారం ఉదయం ఇంజనీరింగ్ సిబ్బందితో కలిసి పర్యటించారు. ప్రజలు నీటి కోసం ఇబ్బంది పడకుండా తక్షణ చర్యల గురించి ఇంజనీరింగ్ సిబ్బందితో కమిషనర్ ఆరా తీశారు.

క్లెయిమ్‌లను మూడ్రోజుల్లో పరిష్కరించకుంటే చర్యలు

సమావేశంలో మాట్లాడుతున్న కమిషనర్ కీర్తి

ప్రజాశక్తి-గుంటూరు

ఓటర్ల నుండి అందే క్లెయిమ్‌లను మూడ్రోజుల్లోగా పరిష్కారం చేయాలని, గడువులోగా పరిష్కారం చేయకుంటే బిఎల్‌ఓతో పాటు సూపర్వైజరి అధికారులపై కూడా చర్యలు తీసుకుంటామని నగర కమిషనర్, తూర్పు నియోజకవర్గ ఈఆర్‌ఓ కీర్తి చేకూరి స్పష్టం చేశారు. సోమవారం నగరపాలక సంస్థ కౌన్సిల్ సమావేశ మందిరంలో ఓటర్ల క్లెయిమ్స్ పరిష్కారం, విధుల కేటాయింపుపై సూపర్వైజరి అధికారులతో సమీక్షించారు. ఎన్నికల విధులు సమర్థవంతంగా జరిగేలా నగరపాలక సంస్థ సూపరిండెంట్లను తూర్పు, పశ్చిమ నియోజకవర్గాలకు కేటాయిస్తూ ఉత్తర్వులు జారీ చేశామన్నారు. విధులు కేటాయించబడిన సూపరిండెంట్లు తమ పరిధిలో సెక్టోరల్ అధికారులతో సమన్వయం చేసుకోవాలన్నారు. బిఎల్‌ఓలు తప్పనిసరిగా ఈఆర్‌ఓ అనుమతితోనే సెలవులు తీసుకోవాలని, అనధికార సెలవులు తీసుకుంటే వారిపై చర్యలు తీసుకోవడానికి సూపర్వైజరి అధికారులు సిఫార్స్ చేయాలని ఆదేశించారు. ఎన్నికల విధులు అత్యంత జాగ్రత్తగా నిర్వహించాలని సూచించారు. క్లైమ్స్ పరిష్కారానికి ప్రాధాన్యమివ్వాలని ఆదేశించారు. పోలింగ్ కేంద్రాల్లో మౌలిక వసతులను పూర్తి చేసి, ఎన్నికల నిర్వహణకు పోలింగ్ కేంద్రాల్లో చేపట్టాల్సిన పనులపై ప్రతిపాదనలు సిద్ధం చేయాలని ఇంజినీరింగ్ అధికారులకు చెప్పారు. సమావేశంలో ఏఈఆర్‌ఓలు సిహెచ్.శ్రీనివాస్, వెంకటలక్ష్మీ, నిరంజన్, ఎస్.ఈ.సుందర్రామిరెడ్డి, మేనేజర్ శివన్నారాయణ, సూపర్వైజరి అధికారులు పాల్గొన్నారు.

మంగళగిరి పట్టణ ఎస్‌ఐగా ఖాదర్‌బాష

ప్రజాశక్తి - మంగళగిరి

మంగళగిరి పట్టణ ఎస్‌ఐగా ఖాదర్‌బాషా మంగళవారం బాధ్యతలు చేపట్టారు.గుంటూరు సిసిఎస్‌లో ఎస్‌ఐగా పని చేస్తూ ఇక్కడికి బదిలీపై వచ్చారు. ఇప్పటివరకు ఇక్కడ పనిచేసిన మహేంద్ర దుగ్గిరాలకు బదిలీ అయ్యారు.

పోలింగ్ కేంద్రాలపై రాజకీయ పార్టీలతో సమావేశం

ప్రజాశక్తి - మంగళగిరి

మంగళగిరి అసెంబ్లీ నియోజకవర్గ ఎన్నికల అధికారి ఎ.లక్ష్మీకుమారి అధ్యక్షతన స్థానిక తహశీల్దార్ కార్యాలయంలో అడిషనల్ పోలింగ్ కేంద్రాలపై రాజకీయ పార్టీలతో సోమవారం సమావేశం జరిగింది. 1453 ఓట్లు దాటి ఉన్న పోలింగ్ కేంద్రాలను రెండుగా విభజించడం, మార్పులు, చేర్పులపై రాజకీయ పార్టీలతో మాట్లాడారు. సిపిఎం సీనియర్ నాయకులు జెవి రాఘవులు, వైసిపి నాయకులు ఎం.మల్లేశ్వరరావు, టిడిపి నాయకులు జి.దుర్గారావు, కాంగ్రెస్ నాయకులు షేక్ సలీం, అధికారులు పాల్గొన్నారు.

శాశ్వత స్థల హక్కు పట్టాల పంపిణీ



ప్రజాశక్తి - తెనాలి

పేదలకు నివాస స్థలం కల్పించి, గృహ నిర్మాణం చేపట్టిన ఘనత వైసిపి ప్రభుత్వానికే దక్కుతుందని ఎమ్మెల్యే అన్నాబత్తుని శివకుమార్ అన్నారు. జగనన్న కాలనీల్లో కేటాయించిన నివేశన స్థలాలను లబ్ధిదార్లకు రిజిస్ట్రేషన్ చేసిన పట్టాలను సోమవారం పంపిణీ చేశారు. ఇందుకోసం స్థానిక కొత్తపేట తాలూకా హైస్కూల్ ఆవరణలో తొలివిడత పట్టాల పంపిణీలో ఎమ్మెల్యే మాట్లాడుతూ నియోజకవర్గంలో దాదాపు 27 వేల మందికి నివేశన స్థలాలు పంపిణీ చేయడం తనకెంతో గర్వంగా ఉందని చెప్పారు. ఎన్నికల మేనిఫెస్టోలో పొందుపరిచిన సంక్షేమ కార్యక్రమాలన్నీ ప్రభుత్వం అమలు చేసిందని, వైసిపి ప్రభుత్వంలో ప్రతి ఇంట లబ్ధి చేకూరిందని అన్నారు. కార్యక్రమంలో మున్సిపల్ చైర్పర్సన్ టి.రాధిక, కమిషనర్ బి.శేషన్న, వైస్ చైర్మన్లు ఎ.నాగవేణి, ఎం.హరిప్రసాద్, వైసిపి పట్టణ అధ్యక్షులు ఎం.శేషాచలం, మున్సిపల్ అధికారులు, వైసిపి నాయకులు పాల్గొన్నారు.

న్యాయసాధన సభలో అమరావతి గళం వినిపించండి

తుళ్లూరు శిబిరంలో మాట్లాడుతున్న జెడి శీలం

ప్రజాశక్తి - తుళ్లూరు

రాజధాని, పునర్వ్యవస్థీకరణ చట్టంలోని అంశాలపై 7న గుంటూరులో జరిగే న్యాయ సాధన సభలో రాజధాని రైతులు భాగస్వాములు కావాలని, సభలో అమరావతి గళం వినిపించాలని కేంద్ర మాజీ మంత్రి, కాంగ్రెస్ పార్టీ నాయకులు జేడీ శీలం కోరారు. కాంగ్రెస్ నాయకులు సుంకర పద్మశ్రీ, రాజధాని ప్రాంత కాంగ్రెస్ నాయకులతో కలిసి తుళ్లూరు రైతు దీక్షా శిబిరాన్ని జెసి శీలం సోమవారం సందర్శించి రైతు జెఎసి నాయకులతో సమావేశమయ్యారు. రాష్ట్ర రాజధాని అమరావతేనని రాహుల్ గాంధీ స్పష్టం చేశారని చెప్పారు. అమరావతి నిర్మాణానికి, విభజన హామీల అమలుకు నిధులు ఎందుకు ఇవ్వలేదో న్యాయ సాధన సభలో నిలదీయాల్సిన అవసరం ఉందన్నారు. అమరావతి నిర్మాణానికి కాంగ్రెస్ పార్టీ కట్టుబడి ఉందని చెప్పారు. అమరావతిలో రాహుల్ గాంధీని పర్యటింపజేస్తామన్నారు. ప్రత్యేక హోదా ఇవ్వకుండా రాష్ట్రానికి బిజెపి అన్యాయం చేసిందని అన్నారు. ప్రత్యేక హోదా వల్ల హిమాచల్ ప్రదేశ్‌లో రెండు వేలు, ఉత్తరాఖండ్‌లో 20 వేల పరిశ్రమలు, ఉద్యోగ, ఉపాధి అవకాశాలు, రాయితీలు లభించాయని చెప్పారు. కేంద్రంలో 10 ఏళ్లు బిజెపి, రాష్ట్రంలో టిడిపి, వైసిపి చెరో ఐదేళ్లు అధికారంలో ఉన్నా పోలవరం ప్రాజెక్టును పూర్తి చేయలేక పోయాయని ఆగ్రహం వ్యక్తం చేశారు. న్యాయ సాధన సభకు సిపిఎం, సిపిఐ, ఆమ్ ఆద్మీ తదితర పార్టీల నాయకులు హాజరవుతున్నారని చెప్పారు. అనంతరం వెలగపూడి రైతు దీక్షా శిబిరంలో మాట్లాడారు. కాంగ్రెస్ నాయకులు చిలకా విజయ్ కుమార్, కె.సురేష్, కె.గాంధీ, కె.బాబు, రైతు జెఎసి నాయకులు డి.రామారావు, జి.స్వరాజ్యరావు, పి.సుధాకరరావు, జె.చలపతిరావు, కె.అప్పారావు పాల్గొన్నారు.

ఆషాదేవికి నివాళులర్పిస్తున్న మాజీ మంత్రి రాజేంద్రప్రసాద్

కాకతీయ కో-ఆపరేటివ్ బ్యాంక్ చైర్మన్ భార్య మృతి

ప్రజాశక్తి - తెనాలి

పట్టణంలోని కాకతీయ కో-ఆపరేటివ్ బ్యాంక్ చైర్మన్ దావులూరి లక్ష్మీకాంతరావు భార్య ఆషాదేవి (75) వయోభారంతో సోమవారం మృతి చెందారు. ఆమె భౌతికకాయాన్ని మాజీ మంత్రి ఆలపాటి రాజేంద్రప్రసాద్ సందర్శించి పూలమాలలేసి నివాళులర్పించారు. కుటుంబ సభ్యులను పరామర్శించి ప్రగాఢ సానుభూతి తెలిపారు. ఆషాదేవికి నివాళులర్పించిన వారిలో మాజీ జెడ్పిటిసి ఎస్.నారాయణ ప్రసాద్, సీనియర్ న్యాయవాది వి.రాఘవయ్య, పి.శ్రీనివాసరావు, బ్యాంకు పాలకవర్గం, సిబ్బంది ఉన్నారు.

జిల్లాలో నలుగురు మహిళలకు అవకాశం : వైసిపి

పట్టాలు పంపిణీ చేస్తున్న ఎమ్మెల్సీ, ఎమ్మెల్యే

ప్రజాశక్తి - దుగ్గిరాల

రాబోయే అసెంబ్లీ ఎన్నికల్లో మంగళగిరి నియోజకవర్గం వైసిపి అభ్యర్థిగా తమ కోడలు మురుగుడు లావణ్యను ముఖ్యమంత్రి జగన్ మోహన్‌రెడ్డి ప్రకటించారని, ఆమెకు అందరూ మద్దతుగా నిలవాలని ఎమ్మెల్సీ మురుగుడు హనుమంతరావు అన్నారు. స్థానిక వ్యవసాయ మార్కెటింగ్ యార్డు ఆవరణలో సోమవారం ఇళ్ల స్థలాల లబ్ధిదార్లకు పట్టాలను ఎమ్మెల్యే ఆళ్ల రామకృష్ణారెడ్డితో కలిసి పంపిణీ చేశారు. ఈ సంద్భంగా ఎమ్మెల్సీ మాట్లాడుతూ తమ కోడలు విద్యావంతురాలని, తమది 35 ఏళ్ల రాజకీయ చరిత్ర కలిగిన కుటుంబమని, లావణ్య తల్లి కాండ్రు కమల 20 ఏళ్లుగా రాజకీయాల్లో ఉన్నారని చెప్పారు. ఎమ్మెల్యే మాట్లాడుతూ సంక్షేమ పథకాల ద్వారా లబ్ధి పొందిన వారంతా ఓటేయాలని కోరారు. జిల్లాలో నాలుగు చోట్ల మహిళలకు జగన్‌మోహన్‌రెడ్డి అవకాశం కల్పించారని అన్నారు. కార్యక్రమంలో ఎంపిపి డి.సంతోషరూపవాణి, జెడ్‌పిటిసి ఎం.అరుణ, ఎంపిడిఒ బి.భార్గవి, తహశీల్దార్ రవికుమార్, యార్డు చైర్మన్ షేక్ బాజీ, నాయకులు డి.వెంకటేశ్వరరావు, జానీబాషా, శామ్యూల్ సర్పంచులు జి.గంగాధర్, బి.శ్రీనివాసరెడ్డి, పి.మేరమ్మ, షేక్ అజిజున్, యు.ఝాన్సీ వై.చంద్ర దుర్గాభవాని పాల్గొన్నారు.

పలు గ్రామాల్లో పోలీసు కవాతు

ప్రజాశక్తి-తెనాలిరూరల్

ప్రశాంత వాతావరణంలో సార్వత్రిక ఎన్నికలు ముగిసేలా ప్రజలు సహకరించాలని తెనాలి డీఎస్పి రమేష్ కోరారు. మండలంలోని పెదరావూరు, అంగలకుదురు సంగంజాగర్లమూడి గ్రామాల్లో అదనపు కేంద్ర బలగాలతో తెనాలి రూరల్ సిఐ వెంకటేశ్వర్లు, ఎస్పై కోటేశ్వరరావు ఆధ్వర్యంలో సోమవారం పోలీసు కవాతు నిర్వహించారు. వివాదాలకు పోకుండా మసలుకోవాలని, ప్రజలు తమ ఓటు హక్కును ప్రశాంత వాతావరణంలో వినియోగించుకోవాలని సూచించారు. ఎన్నికల విధులకు ఆటంకం కలిగించినా, ఎన్నికల అధికారులతో దురుసుగా ప్రవర్తించినా, ఎన్నికల నియమావళిని ఉల్లంఘించినా చట్టపరంగా కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు.

నారా లోకేష్ విజయానికి కృషి : కాపు సంక్షేమ సేన

ప్రజాశక్తి - మంగళగిరి

జనసేన పార్టీ అభ్యున్నతి, ఆ పార్టీకి అధికారం కోసం కాపు సంక్షేమ సేన ఏర్పడిందని నియోజకవర్గ ప్రధాన కార్యదర్శి కె.సుందరయ్య అన్నారు. స్థానిక ప్రెస్‌క్లబ్లో సోమవారం విలేకర్లతో మాట్లాడుతూ జనసేన బలోపేతం అవ్వాలనే ఉద్దేశంతో పవన్‌కల్యాణ్‌కు కాపు సంక్షేమ సేన వ్యవస్థాపక అధ్యక్షులు హరిరామ జోగయ్య లేఖలు రాశారేగాని విభేదాలేమీ లేవన్నారు. జనసేనకు కేటాయించిన సీట్లను గెలిపించేందుకు కాపు సంక్షేమ సేన ఎల్లప్పుడు సిద్ధంగా ఉందన్నారు. నియోజకవర్గ అధ్యక్షులు టి.కొండలరావు మాట్లాడుతూ మంగళగిరి నియోజవర్గ ఉమ్మడి అభ్యర్థి నారా లోకేష్ గెలుపు కోసం కాపు సంక్షేమ సేన ముందుండి పని చేస్తుందన్నారు. సమావేశంలో కాపు సేన సంక్షేమ సంఘం మంగళగిరి పట్టణ అధ్యక్షులు పి.దుర్గారావు తదితరులు పాల్గొన్నారు.

త్వరలోనే టిడిపి, జనసేన ఉమ్మడి సమన్వయ కమిటీ ఏర్పాటు

సమావేశంలో డాక్టర్ చంద్రశేఖర్, మనోహర్

ప్రజాశక్తి-తెనాలి

రాష్ట్ర భవిష్యత్తు దష్ట్యా టిడిపి, జనసేన పొత్తు లక్ష్యాలను నెరవేర్చేందుకు నాయకులు కార్యకర్తలు సంసిద్ధం కావాలని టిడిపి గుంటూరు పార్లమెంట్ నియోజకవర్గ అభ్యర్థి డాక్టర్ పెమ్మసాని చంద్రశేఖర్ పిలుపునిచ్చారు. తెనాలి అసెంబ్లీ నియోజకవర్గం నుంచి జనసేన పార్టీ అభ్యర్థి నాదెండ్ల మనోహర్, గుంటూరు పార్లమెంట్ నియోజకవర్గం నుంచి టిడిపి తరపున డాక్టర్ పెమ్మసాని చంద్రశేఖర్ పోటీకి సిద్ధమైన నేపథ్యంలో సోమవారం స్థానిక బోస్ రోడ్డులోని జనసేన కార్యాలయంలో సమావేశమయ్యారు. జనసేన జిల్లా పార్టీ అధ్యక్షులు గాదె వెంకటేశ్వరరావు అధ్యక్షతన నిర్వహించిన సమావేశంలో జనసేన, టిడిపి అభ్యర్థులకు క్రాస్ ఓటింగ్‌పై చర్చించారు. అనంతరం విలేకర్లతో చంద్రశేఖర్ మాట్లాడుతూ ఎంపీ అభ్యర్థి ఓటు టిడిపికి, ఎమ్మెల్యే అభ్యర్థి ఓటు జనసేనకు వచ్చేలా ఇరు పార్టీల నాయకులు, కార్యకర్తలకు అవగాహన కల్పించేందుకు సమావేశంలో నిర్ణయించామన్నారు. మనోహర్ మాట్లాడుతూ త్వరలోనే టిడిపి, జనసేన ఉమ్మడి ప్రణాళికతో సమన్వయ కమిటీ ఏర్పాటు చేసి, నాయకులు కార్యకర్తలతో సమావేశం అవుతామన్నారు. గాదె వెంకటేశ్వరరావు మాట్లాడుతూ వాలంటీర్ వ్యవస్థ ద్వారా అధికారం చేజిక్కించుకోవాలన్న వైసిపి కుట్రను టిడిపి, జనసేన సమిష్టిగా తిప్పికొడుతుందన్నారు. సందర్భంగా పలువురు టిడిపి, జనసేన నాయకులు మనోహర్, డాక్టర్ చంద్రశేఖర్‌ను కలిశారు. సమావేశంలో డి.మధుబాబు, టి.వెంకటరమణారావు, ఇరుపార్టీల నాయకులు పాల్గొన్నారు.

సూపర్ సిక్స్ పథకాలపై ప్రచారం

ప్రజాశక్తి - మంగళగిరి

చంద్రబాబు ప్రకటించిన సూపర్ సిక్స్ పథకాలు పేదల భవిష్యత్‌కు భరోసా ఇస్తాయంటూ టిడిపి ఆధ్వర్యంలో 25వ వార్డులో సోమవారం ప్రచారం చేశారు. టిడిపి - జనసేన ప్రభుత్వం వస్తే ప్రతి కుటుంబానికి ఎంత లబ్ధి చేకూరుతుందో కరపత్రాలు పంపిణీ చేశారు. నాయకులు జి.దుర్గారావు, వి.మాధవరావు, కె.దుర్గాభవాని, వి.సంధ్య, బి.నాగరాజు, ఎస్.కోటేశ్వరరావు, కె.రత్నారావు, రత్నకుమారి, జావలి, పవన్ కుమార్, నవ్య పాల్గొన్నారు.

పోటీలను ప్రారంభిస్తున్న ఎపిఎన్‌జిఒ జిల్లా అధ్యక్షులు శ్రీనివాసరావు

మహిళా ఉద్యోగులకు ఆటల పోటీలు

ప్రజాశక్తి-గుంటూరు

అంతర్జాతీయ మహిళా దినోత్సవం పురస్కరించుకొని ఎపిఎన్‌జిఒ అసోసియేషన్ జిల్లా కమిటీ ఆధ్వర్యంలో సోమవారం స్థానిక ఎన్‌జిఒ హోంలో మహిళా ఉద్యోగులకు ఆటల పోటీలు నిర్వహించారు. ఈ కార్యక్రమాన్ని జిల్లా అధ్యక్షులు ఘంటసాల శ్రీనివాసరావు జెండా ఊపి ప్రారంభించారు. మొదటి రోజు టగ్ ఆఫ్ వార్, లెమన్ అండ్ స్పూన్, గోలి ఇన్ బాటిల్ మ్యూజికల్ చైర్స్ పోటీలు నిర్వహించారు. నేడు సాంస్కృతిక విభాగంలో నత్య విభాగం, ఫాన్సీ డ్రెస్ కాంపిటేషన్, వన్ మినిట్ తెలుగు, పాటల పోటీలు నిర్వహించనున్నట్లు తెలిపారు. కార్యక్రమంలో జిల్లా సంయుక్త కార్యదర్శి ఎ.శ్యాంసుందర్, జిల్లా మహిళా సంయుక్త కార్యదర్శి కె.శివజ్యోతి, నగర అధ్యక్షులు ఎస్.పి.ఎస్.సూరి, కార్యదర్శి చింతల కళ్యాణ్‌కుమార్‌అనిల్, ఎం శ్రీనివాసరావు, మహిళా విభాగం జిల్లా చైర్పర్సన్ రాధా రాణి, కన్వీనర్ కె.లక్ష్మీరమ్య పాల్గొన్నారు.

20వ తేదీలోపు లైఫ్ సర్టిఫికెట్లు స్వయంగా ఇవ్వాలి

ప్రజాశక్తి-గుంటూరు

లైఫ్ సర్టిఫికెట్లు సమర్పించే గడువు ఫిబ్రవరి 29తో ముగిసినందున, ఇంకా సమర్పించాల్సిన వారు ఈనెల 20వ తేదీ లోపు స్వయంగా ఉప ఖజానా కార్యాలయంలో బయోమెట్రిక్ రూపంలో మాత్రమే సమర్పించాలని ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రభుత్వ విశ్రాంత ఉద్యోగుల సంఘం స్టేట్ ట్రెజరర్ పి.నాగరాజు తెలిపారు. ఈ మేరకు సోమవారం గుంటూరు ఉపఖజానా కార్యాలయంలో పెన్షనర్ల సంఘాలతో నిర్వహించిన సమావేశంలో డివిజనల్ ఎటిఒ తెలియజేశారన్నారు. 1వ తేదీ నుండి జీవన్ ప్రమాన్ ద్వారా లైఫ్ సర్టిఫికెట్లు సమర్పించినా అవి చెల్లుబాటు కావని, స్వయంగా అందచేసినవే చెల్లుబాటు అవుతాయని అన్నారు. పెన్షనర్లు అనారోగ్యంతో మంచానికి పరిమితమైన వారు, నడవలేని వారు ఏటిఓకు ధరఖాస్తు ద్వారా తెలియజేస్తే వారి పెన్షన్ ఆగకుండా ఉన్నతాధికారుల ఆదేశాలతో పెన్షన్ ఇస్తారన్నారు.

కలెక్టర్ స్పందనకు 217 అర్జీలు

ప్రజాశక్తి-గుంటూరు

స్పందనలో ప్రజల నుండి అందిన ఫిర్యాదులను పరిశీలించి సత్వరమే పరిష్కరించాలని అధికారులను గుంటూరు జిల్లా కలెక్టర్ ఎం.వేణుగోపాల్‌రెడ్డి ఆదేశించారు. సోమవారం కలక్టరేట్‌లో నిర్వహించిన ప్రజా సమస్యల పరిష్కార వేదిక స్పందన కార్యక్రమానికి వివిధ ప్రాంతాల నుండి వచ్చిన ప్రజల నుండి 217 అర్జీలను జిల్లా కలెక్టర్‌తోపాటు సంయుక్త కలెక్టర్ జి.రాజకుమారి, డిఆర్ఒ పి.రోజా, స్పెషల్ డిప్యూటీ కలెక్టర్ స్వాతి, తెర్‌డిఒ పి.శ్రీఖర్ స్వీకరించారు. హౌసింగ్ ప్రాజెక్ట్ డైరెక్టర్ వేణుగోపాల్, సాంఘిక సంక్షేమ శాఖ డీడీ మధుసూధనరావు, జిల్లా వ్యవసాయ అధికారి ఎన్.వెంకటేశ్వర్లు, డిఎస్ఒ కోమలి పద్మ, జిల్లా డిఎంహెచ్ఒ డాక్టర్ విజయలక్ష్మీ పాల్గొన్నారు.

పసుపు రైతులకు న్యాయం చేయాలి

దుగ్గిరాలలోని శుభం మహేశ్వరి కోల్డ్ స్టోరేజి అగ్నిప్రమాదంలో నష్టపోయిన రైతులకు పరిహారం చెల్లించాలని జనసేన ఎపిసి చైర్మన్ నాదెండ్ల మనోహర్ కోరారు. ఈమేరకు సోమవారం గుంటూరు కలెక్టర్‌కు స్పందన కార్యక్రమంలో వినతిపత్రం అందచేశారు. అనంతరం ఆయన మీడియాతో మాట్లాడుతూ జనవరి 19న జరిగిన అగ్నిప్రమాదంలో సుమారు 90 వేల క్వింటాళ్ల పసుపు దగ్ధమైందని, దీని విలువ దాదాపు రూ.వందకోట్లుపైనే ఉంటుందని అన్నారు. ఈ దుర్ఘటనలో తెనాలి ప్రాంతంలోని రైతులు ఎక్కువగా నష్టపోయారన్నారు. అగ్నిప్రమాదంపై రైతులు అనేక అనుమానాలు వ్యక్తం చేస్తున్నారని, కావున వాస్తవాలు వెలుగులోకి వచ్చే విధంగా సమగ్ర విచారణ చేపట్టాలని కోరారు. సోషల్ అడిట్ జరిగిందని చెబుతున్నా ఎక్కడా రైతుల పేర్లు బయట పెట్టలేదన్నారు. ముఖ్యంగా ప్రమాదంలో నష్టపోయిన సన్న, చిన్నకారు రైతుల్ని దృష్టిలో పెట్టుకుని ప్రభుత్వం తగిన పరిహారం ఇవ్వాలన్నారు. రెండ్రోజుల్లోగా రిపోర్ట్ తెప్పించుకొని ప్రభుత్వానికి నివేదిస్తామని కలెక్టర్ హామీ ఇచ్చారని చెప్పారు. కార్యక్రమంలో జనసేన నాయకులు బి.శ్రీనివాస్ యాదవ్, జి.వెంకటేశ్వరరావు పాల్గొన్నారు.

సచివాలయానికి అద్దె బకాయిలు చెల్లించాలి

వార్డు సచివాలయానికి ఇచ్చిన తమ భవనానికి ఆరు నెలలుగా అద్దె ఇవ్వట్లేదని, బకాయిలు ఇప్పించాలని కోరుతూ పాతగుంటూరు బాలాజీ నగర్‌కు చెందిన భవన యజమాని బండారు మల్లేశ్వరి స్పందనలో అర్జీ అందచేశారు. 20వ వార్డు సచివాలయానికి తమ భవనాన్ని ఇచ్చామని, నెలకు రూ.16 వేలు చొప్పున 6 నెలలు అద్దె బకాయిలు ఉన్నాయన్నారు. అంతేకాకుండా కరెంటు బిల్లు కూడా చెల్లించట్లేదని, దాదాపు రూ.35 వేలు బకాయి ఉందని అన్నారు. నీటి పన్నును కూడా తామే కడతామని ప్రభుత్వం అగ్రిమెంట్ చేసుకుందని, కానీ కట్టట్లేదని వివరించారు. మొదట నివాస భవనంగానే పన్ను వేశారని, ఇప్పుడు కమర్షియల్ భవనంగా పన్ను వేయటం వల్ల పన్ను పెరిగిపోయిందని చెప్పారు. బకాయిలు అన్నీ పెద్ద ఎత్తున పేరుకుపోతే భవిష్యత్‌లో తమకు సమస్య మారుతుందని ఆందోళన వ్యక్తం చేశారు. తమ సమస్యలు పర్కిరించాలని, బకాయిలు చెల్లించే విధంగా చర్యలు తీసుకోవాలని విజ్ఞప్తి చేశారు.

సిపిఎస్ బెన్ఫిట్స్ చెల్లించాలి

మంగళగిరి మున్సిపాల్టీలో క్లాస్-4 ఉద్యోగిగా పనిచేస్తూ ఏడాది క్రితం కేన్సర్‌తో మరణించిన కె.రమేష్‌కు సంబంధించిన సిపిఎస్ బెన్ఫిట్స్ తక్షణమే విడుదల చేయాలని కోరుతూ రమేష్ భార్య కన్యాకుమారి స్పందనలో అర్జీ అందచేశారు. సంత్సరం నుండి పెన్షన్ కోసం తిరుగున్నా బడ్జెట్ లేదని చెబుతున్నారన్నారు. ఫ్యామిలీ పెన్షన్ కూడా రావట్లేదన్నారు. తక్షణమే సిపిఎస్ బెన్ఫిట్స్, ఫ్యామిలీ పెన్షన్ సమస్యలు పరిష్కరించాలని ఆమె కోరారు.

జిఎంసి స్పందనకు 47 అర్జీలు

ప్రజా సమస్యల పరిష్కారం కోసం జరిగే స్పందనలో అందే ఫిర్యాదుల పరిష్కారానికి అధికారులు అధిక ప్రాధాన్యమివ్వాలని నగర కమీషనర్ కీర్తి చేకూరి అన్నారు. సోమవారం నగరపాలక సంస్థ కౌన్సిల్ హాల్లో నిర్వహించిన స్పందనలో ప్రజల నుండి 47 ఫిర్యాదులు అందాయి. వాటిలో పట్టణ ప్రణాళిక విభాగం 8, ఇంజినీరింగ్ విభాగం 14, రెవెన్యూ విభాగం 7, ప్రజారోగ్య విభాగం 4, అకౌంట్స్ విభాగం 1, ఉపా సెల్ విభాగానికి సంబంధించి 13 ఫిర్యాదులు ఉన్నాయి. ఆయా ఫిర్యాదులను సకాలంలో పరిష్కరించాలని కమిషనర్ ఆదేశించారు. డిప్యూటీ కమిషనర్ డి.వెంకట లక్ష్మి, ఎస్ఇ సుందర్రామిరెడ్డి, మేనేజర్ శివన్నారాయణ, ఉపాసెల్ సూపరిండెంట్ వెంకటేశ్వర్లు, డిసిపిలు, ఎసిపిలు ఈఈలు, సూపరిండెంట్లు పాల్గొన్నారు.

ధర్నాలో మాట్లాడుతున్న దండా లక్ష్మీనారాయణ

కలెక్టరేట్ ఎదుట యానిమేటర్ల ధర్నా

ప్రజాశక్తి-గుంటూరు

యానిమేటర్లకు మూడేళ్ల కాలపరిమితి, 40 ఏళ్ల వయో పరిమితి నిబంధన తక్షణమే రద్దు చేయాలని కోరుతూ యానిమేటర్ల యూనియన్ (సిఐటియు) ఆధ్వర్యంలో గుంటూరు కలెక్టర్ కార్యాలయం వద్ద ధర్నా చేశారు. ఈ సందర్భంగా యూనియన్ జిల్లా గౌరవాధ్యక్షులు దండా లక్ష్మీనారాయణ మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ఉద్యోగులందరికీ వయోపరిమితిని 62 ఏళ్లకు పెంచి, పొదుపు సంఘాలలో పనిచేస్తున్న యానిమేటర్లకు మాత్రం మూడేళ్ల కాలా పరిమితి విధించడం అన్యాయమన్నారు. ఈ నిబంధన వల్ల యానిమేటర్లపై రాజకీయ వేధింపులు, అధికారుల చేతివాటం పెరుగుతుందని ఆవేదన వ్యక్తం చేశారు. తక్షణమే ఈ నిబంధనను రద్దు చేయాలని కోరారు. రిటైర్మెంట్ బెనిఫిట్స్ రూ.5లక్షలు ఇవ్వాలని, జగన్మోహన్‌రెడ్డి హామీ ఇచ్చిన విధంగా రూ.10 వేలు వేతనం ఇవ్వాలన్నారు. హెచ్‌ఆర్ పాలసీ అమలు చేసి ఉద్యోగ భద్రత కలిగించాలని కోరారు. అనంతరం వినతిపత్రాన్ని స్పందనలో అధికారులకు అందజేశారు. సిఐటియు నాయకులు సిహెచ్.శ్రీనివాసరావు, యానిమేటర్స్ యూనియన్ జిల్లా ఉపాధ్యక్షులు శివకుమారి, సహాయ కార్యదర్శి పద్మ తదితరులు పాల్గొన్నారు.

ప్రభుత్వ భవవ నిర్మాణాలకు సెస్ చెల్లించాలి : కలెక్టర్

ప్రజాశక్తి-గుంటూరు

ప్రభుత్వ భవనాల నిర్మాణానికి సంబంధించిన సెస్ తప్పనిసరిగా ఆయా శాఖలు భవన నిర్మాణ బోర్డుకు చెల్లించాలని జిల్లా కలెక్టర్ ఎ.వేణుగోపాల్‌రెడ్డి చెప్పారు. సోమవారం కలెక్టర్ సమక్షంలో భవన నిర్మాణ, కార్మిక సంక్షేమ చట్టం కింద భవన నిర్మాణ జిల్లా కోఆర్డినేషన్ కమిటీ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ కొత్తగా భవనాలు నిర్మించిన వారు, ఇప్పటికే నిర్మించిన భవనాలకు సంబంధించిన సెస్‌ను చెల్లించాలన్నారు. జాయింట్ కలెక్టర్ జి.రాజకుమారి మాట్లాడుతూ ఏయే శాఖల నుండి సెస్ రాలేదో గుర్తించి, వారంతా భవన నిర్మాణ బోర్డుకు చలానా రూపంలోగానీ, ఆన్‌లైన్ ద్వారాగానీ చెల్లించాలన్నారు. ఉపరవాణా కమిషనర్ ఎ.గాయత్రీదేవి మాట్లాడుతూ 2014 నుండి 2024 వరకూ సెస్ చెల్లించాల్సి ఉందని, అన్ని శాఖల నుండి ఇంకా వివరాలు రావాల్సి ఉందనానరు. ప్రతినెలా 5వ తేదీలోపు సెస్ చెల్లించాలని కోరారు. ఈ విధంగా చెల్లించిన సెస్‌ను కార్మికుల సంక్షేమ పథకాలను వినియోగిస్తామన్నారు.

మత్స్యకారుల ఆదాయం రెట్టింపునకు చర్యలు

ప్రజాశక్తి-గుంటూరు : మత్స్యకారులకు, ఆక్వా రైతులకు ఆదాయం రెండింతలు చేయడంతోపాటు ఉపాధి అవకాశాలను పెంచడం కోసం ప్రధానమంత్రి మత్స్య సంపద యోజన పథకాన్ని పకడ్బందీగా అమలు చేయాలని జిల్లా కలెక్టర్ ఎం.వేణుగోపాల్‌రెడ్డి అధికారులను ఆదేశించారు. సోమవారం కలక్టరేట్‌లో ప్రధానమంత్రి మత్స్య సంపద యోజన జిల్లా స్థాయి కమిటీ సమావేశం కలెక్టర్ అధ్యక్షతన జరిగింది. కలెక్టర్ మాట్లాడుతూ మత్స్య ఉత్పత్తుల వినియోగాన్ని పెంచుతూ తద్వారా ప్రజలకు పోషక ఆహార విలువలతో కూడిన ఆహారం అందించాలనే ఉద్దేశంతో రీటైల్ అవుట్‌లెట్లను ఫిష్ అంధ్ర బ్రాండ్‌తో ఏర్పాటు చేశామన్నారు. మత్స్య ఉత్పత్తుల తలసరి వినియోగాన్ని 8.2 కిలోల నుండి 20 కిలోల వరకు పెంచాలనేది ఉద్దేశమన్నారు. గ్రామ /వార్డు సచివాలయ స్థాయిలో ఈ ఫిష్ అంధ్ర రీటైల్ అవుట్ లెట్లను ఏర్పాటు చేయడం ద్వారా ప్రజలందరికి మత్స్య ఉత్పత్తులను అందుబాటులోకి తీసుకురావాలనేది ప్రభుత్వ ఉద్దేశమన్నారు. జిల్లా మత్స్య శాఖాధికారి గాలి దేముడు మాట్లాడుతూ జిల్లాల్లో 80 మినీ ఫిష్ వెండింగ్ యూనిట్ల లక్ష్యం కాగా, 68 మినీ ఫిషంగ్ యూనిట్ల ఏర్పాటుకు చర్యలు తీసుకున్నామని తెలిపారు. వీటిలో ఇప్పటికే 66 షాప్‌లు వ్యాపారాలు నిర్వహిస్తున్నారన్నారు. మిగిలిన యూనిట్లను త్వరలో వినియోగంలోకి తెస్తామని చెప్పారు. సమావేశంలో ఒక డైలీ రెగ్యులర్ యూనిట్, ఒక ఇన్సులేట్ వాహనం , ఒక త్రిచక్ర వాహనం, ఒక రీ సర్క్యులేటరీ ఆక్వా కల్చర్ సిస్టం యూనిట్‌కు కమిటీ అనుమతి ఇచ్చింది.

అనాథలకు చలపతి విద్యార్థుల భోజనం

ప్రజాశక్తి-గుంటూరు

లాం లోని చలపతి ఇంజినీరింగ్ కాలేజీలో కంప్యూటర్ సైన్స్ అండ్ ఇంజినీరింగ్-డేటా సైన్స్ విభాగంలోని డైటనిన్‌సైటర్స్ అసోసియేషన్ విద్యార్థులు సమాజిక సేవ కార్యక్రమం చేపట్టారు. గుంటూరు నగరంలోని రైల్వే స్టేషన్‌లో, చుట్టుపక్కల ప్రాంతంలోని అనాథలకు భోజనం పంపిణీ చేశారు. విద్యార్థులను కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ యం.చంద్రశేఖర్, వై.వి.ఆంజనేయులు, సెక్రెటరీ అండ్ కరస్పాండెంట్ వై.సుజిత్‌కుమార్ అభినందించారు.